

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 29 డిసెంబర్ 2024 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# పదవుల కోసం పడిగాపులు

- పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం జరిగి నాలుగు నెలలు పూర్తయింది
- ఇప్పటివరకు పార్టీ కార్యవర్గాన్ని కూడా భర్తీ చేయట్లేదు.
- ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం లేదు
- నామినేటెడ్ పోస్టుల భర్తీ కొలిక్కి తేవడం లేదు
- దీంతో పదవుల రేసులో ఉన్న నేతలకు రోజులు భారంగా గడుస్తున్నాయట.



**హైదరాబాద్**

క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ అలా ఉంటే.. పార్టీ పరంగా నియమించాల్సిన పోస్టుల్లో కూడా ఆలస్యం అవుతోంది. పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం జరిగి నాలుగు నెలలు పూర్తయింది. ఇప్పటివరకు పార్టీ కార్యవర్గాన్ని కూడా భర్తీ చేయట్లేదు. దీంతో పార్టీ పోస్టులపై ఆశలు పెట్టుకున్న నేతలకు కూడా నిరాశ తప్పడం లేదు. పార్టీ కార్యవర్గం విషయంలో సీనియర్ - మిగతా3లో



## మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం
- తమ పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శ
- ప్రజలకు అందిస్తున్న పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపాటు
- తమ పార్టీ ఇచ్చిన హామీలతో బీజేపీ భయపడుతోందని విమర్శ

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరింత దూకుడు

- త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం..
- కూల్చివేతలు మళ్లీ స్టార్ట్ అవుతాయి..
- కీలక విషయాలు వెల్లడించిన రంగనాథ్
- కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయ్
- చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోంది
- స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది



**హైదరాబాద్**

ప్రజల్లో అవగాహన కల్పించేందుకే మొదట్లో దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. దీనివల్ల ఇప్పుడు ప్రజలకు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌పై అవగాహన ఏర్పడిందని పేర్కొన్నారు. ఒక ప్రాపర్టీ కొనేముందు ఎఫ్‌టీఎల్/బఫర్‌జోన్‌లో ఉందా? లేదా? అనే విషయాన్ని చూసుకుంటున్నారని అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైడ్రా వార్షిక నివేదికను రంనాథ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న చెరువులు, ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడుతుందని రంగనాథ్ స్పష్టం చేశారు. 2 వేల - మిగతా3లో

## జోష్ నింపిన న్యూఇయర్..

- సిమ్లా, మనాలికి పోటెత్తిన పర్యాటకులు..
- హిల్ స్టేట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్
- సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి
- మరోవైపు భారీగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ

# జనవరి 7న విచారణకు రండి

- అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ నోటీసులు
- ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసు కింద ఈడీ విచారణ
- ఫార్ములా ఈ రేసుపై విచారణలో ఏసీబీ దూకుడు
- ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1గా ఉన్నారు కేటీఆర్



**హైదరాబాద్**

ఫార్ములా ఈ-రేసు కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, ఏసీబీ దూకుడు పెంచింది. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. కేటీఆర్‌తోపాటు అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. అరవింద్ కుమార్ జనవరి 2న, బీఎల్ఎన్ రెడ్డి జనవరి 3న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసు కింద ఈడీ విచారణ జరుపుతోంది.మరోవై? ఫార్ములా ఈ రేసుపై - మిగతా3లో

## శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలు కాదు.. ఇవి ఇవ్వండి



- ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్
- సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉందని వెల్లడి
- ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుందని వ్యాఖ్యలు

**హైదరాబాద్**

ఏవైనా శుభకార్యాలకు వెళ్లినప్పుడు అందరూ బొకేలకు బదులుగా మంచి పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉందన్నారు. పుస్తకాలను నమిలి మింగేసేంత క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఈ-బుక్సలలో కంటే పుస్తకాల్లోనే ఎక్కువ మజా - మిగతా3లో





# ఇక సెలవు!

- అశ్రునయనాల మధ్య సంస్కరణలకర్తకు తుది వీడ్కోలు..
- నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తి!
- మన్మోహన్ పాడె మోసిన రాహుల్ గాంధీ
- చితికి నిప్పు అంటించిన మన్మోహన్ కుమార్తె
- సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు
- అంత్యక్రియలకు హాజరైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని

2

నిగమ్ బోధ్ ఘాట్‌లో భారత మాజీ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, నవ భారత నిర్మాత మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్ని కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అశ్రు నయనాలతో మాజీ ప్రధాని మన్మోహన్‌కు పార్టీలకతీతంగా నేతలు కడసారి వీడ్కోలు పలికారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, తదితరులు పాల్గొన్నారు.పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, రేవంత్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ ప్రముఖులు మన్మోహన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఢిల్లీ నిగంబోధ్ ఘాట్ వద్ద మన్మోహన్ సింగ్ అంత్యక్రియలలో తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు పాల్గొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళుర్పించి తుది వీడ్కోలు పలికారు.

# ఇక సెలవు!



**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. సైనిక లాంఛనాలతో మన్మోహన్ అంత్యక్రియలు జరిపారు. నిగంబోధ్ ఘాట్‌లో మన్మోహన్ భౌతికకాయానికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా నివాళులర్పించారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మన్మోహన్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య సంస్కరణల యోధుడికి తుది వీడ్కోలు పలికారు అభిమానులు. నిగమ్‌బోధ్ ఘాట్‌కు మన్మోహన్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి నివాళులర్పించారు.
అంతకుముందు ఏఐసీసీ ఆఫీస్‌లో మన్మోహన్‌కు ప్రజలు, కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు మన్మోహన్ అంతిమయాత్ర కొనసాగింది. అంతిమయాత్ర వాహనంలోనే రాహుల్ గాంధీ నిగమ్‌బోధ్ ఘాట్‌కు వచ్చారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు మన్మోహన్ సింగ్‌కు ఘననివాళులర్పించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంపీ మల్లురవి మన్మోహన్‌కు అంజలి ఘటించారు. ఏపీ కాంగ్రెస్ నేతలు పల్లంరాజు, కేవీపీ రామచంద్రరావు మన్మోహన్ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ దేశం అంతిమ వీడ్కోలు పలుకుతున్న సందర్భం ఇది. యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనీ, మౌనముని అని ముద్రపడిన మన్మోహన్ చేసిన సేవలను ఆసేతుహిమాచలం గుర్తుచేసుకుంటోంది. 1991 నుంచి 2024 వరకు– దేశనిర్మాణంలో ఆయన పాత్రను నిన్నటితరం నెమరువేసుకుంటోంది. ఆయన సేవలను ఈ తరం తెలుసుకుంటోంది. మన్మోహన్ సింగ్ 1991లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టినా, 2004లో ప్రధాన మంత్రిగా ప్రమాణం చేసినా, ఆయన జీవితంలో అన్నీ యాక్సిడెంట్లే. కానీ ఈ అనుకోని ఘటనలు, దేశానికి మేలు చేశాయి. మేలు చేయడమే కాదు, దేశాభివృద్ధికి బాటలు పరిచాయి.

మన్మోహన్ సింగ్ మౌనంగా ఉండే ఆర్థిక మేధావే అయినా, అంతే దీటుగా జవాబు ఇచ్చే మిస్టర్ పర్‌ఫెక్ట్ కూడా. ఆర్థికమంత్రిగా మన్మోహన్ ఫస్ట్ స్పీచ్ నుంచి, ప్రధానిగా చివరి స్పీచ్ వరకు మన్మోహన్‌లో ఇదే ధోరణి కనిపించింది. ఎలాంటి మాటలదాడి జరిగినా, ఎలాంటి విమర్శలు వచ్చినా ఎదుర్కోవడానికి తాను సిద్ధమంటూ 1991 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మన్మోహన్ వ్యాఖ్యానించారు. చివరిగా 2014లో ప్రధాని పదవి నుంచి గుడ్‌బై చెప్పే సందర్భంలోనూ, ప్రెస్‌మీట్‌లో ఇలాగే మాట్లాడారు. తాను విలేకరుల సమావేశాలకు భయపడే ప్రధానమంత్రిని కానంటూ మన్మోహన్ సింగ్ నాటి ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు, ఇప్పుడు జనం గుర్తుకు తెచ్చుకుంటున్నారు.

**దీంతోపాటు వీళ్లు కూడా..**

ఆర్మీ ఫిరంగి రైలులో పార్థివ దేహాన్ని నిగంబోధ్ ఘాట్‌కు తరలించారు. రాహుల్ గాంధీ మృతదేహంతో వాహనంలో కూర్చుని అక్కడకు వచ్చి నివాళులు అర్పించారు. ఘాట్ వద్ద కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరై నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల నిమిత్తం భూటాన్ రాజు, మారిషస్ విదేశాంగ మంత్రి భారత్ చేరుకున్నారు. అంతకుముందు శుక్రవారం ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము సహా దేశంలోని నాయకులందరూ ఆయన నివాసంలో నివాళులర్పించారు.

**అణు ఒప్పందంలో కీలక పాత్ర**

భారత్, అమెరికాల మధ్య పౌర అణు ఒప్పందంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. అమెరికా మాజీ విదేశాంగ మంత్రి కండోలీజా రైస్ కూడా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయనను గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. రెండు దేశాల మధ్య చారిత్రక పౌర అణు ఒప్పందం ద్వారా అమెరికా–భారత సంబంధాలను ప్రాథమికంగా కొత్త స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన సహాయం చేశారని కండోలీజా అన్నారు.

**ఆర్థిక సంస్కరణల విషయంలో**

అంతర్జాతీయ ద్రవ్య నిధి మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన గీతా గోపీనాథ్.. సింగ్ 1991 బడ్జెట్ గురించి ప్రస్తావించారు. ఇది మిలియన్ల కొద్దీ భారతీయుల ఆర్థిక అవకాశాలను గణనీయంగా మెరుగుపరిచిందని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ% లో పోస్ట్ చేశారు. సింగ్ మరణం భారతదేశానికి, ప్రపంచానికి తీరని లోటు అని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా సంతాపం తెలిపారు. ఈ క్రమంలో దీర్ఘకాలం పనిచేసిన నాయకులలో ఒకరిగా, ఆయన దేశ ఆర్థిక వ్యవస్థను మార్చారని పేర్కొన్నారు. లక్షలాది మందిని పేదరికం నుంచి బయటపడేలా చేశారని వెల్లడించారు. కెనడాతో సహా ప్రపంచంతో బలమైన సంబంధాలను నిర్మించారని గుర్తు చేసుకున్నారు.

**చక్వాల్లో జన్మించిన మన్మోహన్**

పంజాబ్ (ఇప్పటి చక్వాల్ , పాకిస్తాన్) లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు మన్మోహన్ సింగ్. పంజాబ్ యూనివర్సిటీ నుంచి 1952లో ఎకనామిక్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ, 1954లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి 1957లో బ్యాచిలర్స్, 1962లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పూర్తి చేసిన మన్మోహన్ సింగ్ 1957–59లో ఆర్థికశాస్త్రం లెక్చరర్ గా చేశారు.
1963–65 పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రం ప్రొఫెసర్‌గా , 1969–71 కాలంలో ఢిల్లీ విశ్వవిద్యాలయంలో, 1976 లో జేఎన్‌యూ న్యూఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు.

**రాజ్యసభ సభ్యుడిగా సేవలు**

1991 అక్టోబరు 1 నుంచి 2019 జూన్ 14 వరకు ఐదు పర్యాయాలు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా సేవలు అందించారు. 2019 ఆగస్టు 20 నుంచి 2024 ఏప్రిల్ 3 వరకు రాజస్థాన్ నుండి రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1991లో ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని మళ్లీ గాడిన పెట్టారు. ఆపై 2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ సేవలు అందించారు.

1971–72లో ఆర్థిక సలహాదారుగా సేవలు
1972–76లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ప్రధాన సలహాదారుడుగా కీలకపాత్ర.
1976–80 మధ్య కాలంలో భారత రిజర్వు బ్యాంకు డైరెక్టర్‌గా
1980 ఏప్రిల్ – 1982 సెప్టెంబరు 15 కాలంలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు– కార్యదర్శిగా సేవలు
1982 – 1985 జనవరి 14లో రిజర్వ్ బ్యాంకు గవర్నరు
1983–84లో ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారుల కౌన్సిల్ సభ్యుడు
1985 జనవరి 15 నుంచి 1987 జూలై 31 వరకు ప్లానింగ్ కమిషన్ డిప్యూటి ఛైర్మన్‌గా సేవలు
1990 – 1991 మార్చి 14లో ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారుడు
1991 మార్చి 15 నుంచి 1991 జూన్ 20 వరకు యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్

# మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో తమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకుంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జీ సెక్రటరియేట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు.
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమను అడ్డుకోవడానికే ఇవన్నీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలకు తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము మరోసారి గెలిస్తే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెల రూ.2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు అన్ని ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించామని గుర్తు చేశారు. ఇందుకోసం ఇప్పటికే చాలామంది నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.
ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించడంపై ఆ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ (%ూతీజఱఅం ఖవయతీఱఞుశ్రీ%) స్పందించారు. నిరాధారమైన విచారణతో తమ పార్టీ 'మహిళా సమ్మాన్ యోజన'ను బలహీనపరచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తమ తమ పార్టీ పథలకు చూసి బీజేపీ భయపడుతోందని, వాటిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను అడ్డుపెట్టుకుందని శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. 'మహిళా యోజన పథకం' కింద మహిళలకు రూ.2,100 చొప్పున నెలవారీ ఆర్థిక సాయం, 'సంజీవని యోజన' పథకం కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య చికిత్సను 'ఆప్' ప్రకటించింది. తాము ప్రకటించిన రెండు పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుండటం, లక్షలాది మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకాలను ఆప్ విజయవంతం చేసినట్లయితే బీజేపీకి అనేక నియోజకవర్గాల్లో గట్టిదెబ్బ తగులుతుందని, చాలాచోట్ల డిపాజిట్లు కూడా కోల్పోతుందని ఆ పార్టీనేతలే తనతో చెబుతున్నారని తెలిపారు. ఆప్ చేసిన రిజిస్ట్రేషన్ క్యాంపులు విజయవంతం కావడంతో బీజేపీ బెదిరింపు ఎత్తుగడలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. క్యాంపులను చెల్లాచెదురు చేసేందుకు దుండగులను, పోలీసులను ఉసిగొలుపుతోందని అన్నారు.

**రాజకీయ దురుద్దేశాలతోనే..**

బీజేపీ రాజకీయ కారణాలతోనే ఆప్ పథకాలపై నకిలీ విచారణకు ఆదేశించినట్టు ఆయన చెప్పారు. "ఏమి ఇన్వెస్టిగేషన్ చేస్తారు? మేము కేవలం ఎన్నికల వాగ్దానం చేశాం. మేము గెలిస్తే ఆ పథకాలను అమలు చేస్తాం. కేవలం మేము చేసింది అంతే" అని అన్నారు. బీజేపీ తమ చర్యల ద్వారా ఆ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన, మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సేవలు, ఉచిత విద్యుత్, నీళ్లు, మొహల్లా క్లినిక్‌లను నిలిపివేస్తారనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని ఆయన విమర్శించారు.

**జైలుకు వెళ్లేందుకు వెనుకాడను**

ఆప్ పథకాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్‌ను బీజేపీ అడ్డుపెట్టుకుంటోందని, ఆప్‌ను అడ్డుకోవాలని రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. "ప్రజల కోసం మళ్లీ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను. ఈ దేశం వారి పూర్వీకుల ఆస్తి కాదు. ఓట్ల కోసం బహిరంగంగా డబ్బులు పంచుతున్న వ్యక్తిని వాళ్లు ఎందుకు ఆపడం లేదు" అని కేజ్రీవాల్ సూటిగా బీజేపీని ప్రశ్నించారు.

# మన్మోహన్‌సింగ్ మృతిపట్ల జో బైడెన్ సంతాపం



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన 'నిజమైన రాజనీతిజ్ఞుడు', 'గొప్ప ప్రజా సేవకుడు' అంటూ కొనియాడారు. 'మన్మోహన్ సింగ్ ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు. అద్భుతమైన ప్రజా సేవకుడు. ఆయన వ్యూహాత్మక దృక్పథం లేకుంటే భారత్ – అమెరికా మధ్య అపూర్వమైన సహకారం సాధ్యమయ్యేదే కాదు. చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందం నుంచి ఇండో – పసిఫిక్ భాగస్వాముల కోసం క్వాడ్‌ను ప్రారంభించడం వరకూ ఆయన కృషి మరవలేనిది' అంటూ పేర్కొన్నారు. జో బైడెన్, జిల్ బైడెన్.. మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై రాజకీయాలొద్దు : మాయావతి



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు, స్మారకంపై రాజకీయాలు చేయడాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి తీవ్రంగా ఖండించారు. మన్మోహన్ సింగ్ కుటుంబం, సిక్కు మతం యొక్క సెంటిమెంట్స్‌ను కేంద్ర సర్కారు గౌరవించాలని ఆమె హితవుపలికారు. మన్మోహన్ సింగ్ కుటుంబం ఎక్కడైతే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కోరుతున్నదో అక్కడే నిర్మించాలని సూచించారు. ఈ విషయంలో ఎవరికీ రాజకీయాలు చేసే హక్కు లేదని, కేంద్ర ప్రభుత్వం మన్మోహన్ సింగ్ కుటుంబం కోరిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని మాయ డిమాండ్ చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరిగిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుండగా.. అక్కడ కుదరదని ఆయన స్మారకాన్ని ఎక్కడ నిర్మించాలనేది త్వరలో నిర్ణయిస్తామని కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో మాయావతి తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఆ రైతులపై సుప్రీంకోర్టు ఆగ్రహం..
## దలేవాల్‌ను ఆస్పత్రిలో చేర్చాలని ఆదేశం



పంజాబ్‌లో రైతు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ గత నెల 26 నుంచి నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దలేవాల్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. దాంతో ఆయనను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నాయకులు అడ్డుకుంటున్నారు. తమ డిమాండ్ల పరిష్కారంపై హామీ ఇచ్చిన తర్వాతనే దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించేందుకు అంగీకరిస్తామని పట్టుబడుతున్నారు. ఆరోగ్యం క్షీణించిన నేపథ్యంలో రైతు నేత దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రిలో చేరేందుకు ఒప్పించి, ఆస్పత్రికి తరలించాలని ఈ నెల 20న పంజాబ్ చీఫ్ సెక్రెటరీ, డీజీపీలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలను అమలు చేయడంలో వారు విఫలం కావడంతో వారికి వ్యతిరేకంగా కోర్టులో కంటెంప్ట్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది. దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నేతలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దాంతో కోర్టు ఆ రైతు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దలేవాల్ క్షేమం కోరేవారు ఆవిధంగా ప్రవర్తించరని వ్యాఖ్యానించింది. రైతు నేతలతో మాట్లాడి దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది.

## జోష్ నింపిన న్యూఇయర్



2024 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. 2025 సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. స్నేహితులు, కుటుంబీకులతో కలిసి పార్టీలు జరుపుకోవడంతోపాటు విహార యాత్రలకు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలోనే హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ పర్యాటకులతో కళకళలాడుతోంది. ప్రస్తుతం హిమాచల్‌లో భారీగా మంచు పడుతోంది. శుక్రవారం లాహౌల్ – స్పితి, మనాలి ఎగువ ప్రాంతాల్లో భారీగా మంచు కురిసింది. సోలాంగ్ వ్యాలీ, రోహ్‌తంగ్‌పాస్, అటల్ టన్నెల్ ప్రాంతాలు మంచుతో పర్యాటకుల ఆహ్వానిస్తున్నాయి. న్యూఇయర్‌కి తోడు మంచు అందాలు పర్యాటకులను ఆహ్వానిస్తున్నాయి. దీంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కొండ ప్రాంతానికి పోటెత్తుతున్నారు. సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి. మరోవైపు భారీగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంది గత వారం రోజుల్లో 30 వేల మందికి పైగా ప్రజలు మనాలిని సందర్శించినట్లు అధికారులు తెలిపారు. దాదాపుగా 10 వేల వాహనాలు పట్టణంలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల కోసం సుమారుగా 20 వేల మందికిపైగా పర్యాటకులు హిల్ స్టేషన్‌ను సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మనాలి %–% సోలాంగ్ నాలా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. సోలాంగ్ వ్యాలీలో భారీగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ కారణంగా సుమారు 1,000 వాహనాలు అక్కడ చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఆయా వాహనాల్లో దాదాపు 5000 మంది పర్యాటకులు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పర్యాటకులను కులు పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి.

## ఆ నలుగురి చేతిలో నితీష్ బందీ...
## తేజస్వి సంచలన వ్యాఖ్యలు



**పాట్నా:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి సంబంధించి నితీష్ సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, కొందరు సన్నిహితుల చేతిలో ఆయన 'బందీ'గా ఉన్నారని అన్నారు. నితీష్ కుమార్ మరోసారి కూటమి మారే అవకాశాలపై శనివారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో తేజస్విని మీడియా ప్రశ్నించినప్పుడు అలాంటి ఊహాగానాలకు తన వద్ద ఆధారాలేమీ లేవని, అయితే బీహార్‌ను ఆయన నడపలేకపోతున్నారనేది మాత్రం తాను చెప్పగలనని అన్నారు. "కుమార్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. సొంత పార్టీకి చెందిన నలుగురి చేతిలో ఆయన బందీగా ఉన్నారు. ఇద్దరు ఢిల్లీలో ఉండగా, ఇద్దరు ఇక్కడ ఉన్నారు" అని అన్నారు. తన వ్యాఖ్యలకు బలం చేకూర్చే సంఘటనలను ఆయన ప్రస్తావిస్తూ, బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను కించపరచేలా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇటీవల వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీజేపీకి మద్దతిచ్చే విషయాన్ని పునరాలోచించాలని కుమార్‌కు 'ఆప్' సుప్రీం అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల లేఖ రాశారని, అయితే జేడీయూ నేత (వర్కింగ్ ప్రెసిడెంట్) సంజయ్ ఝా నుంచి సమాధానం వచ్చిందని అన్నారు. చాలా స్పష్టంగా సీఎం హోదాలో ఉన్న నితీష్ పేరుతో కేజ్రీవాల్ లేఖ రాస్తే సంజయ్ ఝా సమాధానం ఇవ్వడం ఏమిటని తేజస్వి ప్రశ్నించారు. దీనిని బట్టే బీహార్ రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరింత దూకుడు

-మొదటిపేజీ తరువాయి

చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. హైడ్రా వెనక్కి తగ్గలేదని పేర్కొన్నారు. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పటివరకు కాపాడామని చెప్పారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మొదట్లో దూకుడుగా వ్యవహరించామని వివరించారు. ఇప్పుడంతా రిజునవేషన్‌పైనే దృష్టి పెడతామని చెప్పారు. హైడ్రా కూల్చివేతలు ఆగవని.. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ తర్వాతే మళ్లీ కూల్చివేతలు మొదలు పెడతామని పేర్కొన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విషయంలోనూ హైడ్రాకు ఒక ప్లాన్ ఉందని తెలిపారు. హైడ్రా దూకుడు వల్ల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌పై ప్రజలకు అవగాహన ఏర్పడిందని రంగనాథ్ అన్నారు. ప్రస్తుతం ఒక ప్రాపర్టీ కొనేముందు ఎఫ్‌టీఎల్/బఫర్‌జోన్‌లో ఉందా? లేదా? అనే విషయాన్ని చూసుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు తమకు సంబంధం లేదని.. అయినప్పటికీ మూసీ ఆక్రమణలపై కూడా దృష్టి పెడతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. భూ యజమానులకే కాదు.. కిరాయిదారులకు కూడా నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఔటర్ పరిధిలో 1,025 చెరువులను గుర్తించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వీటన్నింటికీ %ఖీూ%, బఫర్ జోన్‌లు గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు. వివిధ డేటా, సాంకేతిక పరిజ్ఞానం, ఏరియల్ సర్వే, డ్రోన్ సర్వే డేటాను కూడా పరిగణనలోకి తీసుకుని %ఖీూ%, బఫర్ జోన్‌లు నిర్ధారిస్తామని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వీటిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లు ఇచ్చే కంప్లెయింట్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం చెరువుల పునరుజ్జీవనంపై దృష్టి పెట్టామని



రంగనాథ్ తెలిపారు. త్వరలోనే 12 చెరువులను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. చెట్లు పడిపోవడం, నీళ్లు నిలవడం, ఫైర్ యాక్సిడెంట్‌కు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఎక్కువగానే వస్తున్నాయని రంగనాథ్ తెలిపారు. డీఆర్ఎఫ్ బృందాల ద్వారా అడ్రస్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో తమకు త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అలాగే తమకు వెదర్ రాడార్ రానుందని.. దీనికోసం సపరేట్ వింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. హైడ్రా ఎఫ్ఎం ఛానల్‌ను కూడా తీసుకొస్తామని ప్రకటించారు. ఇందులో వెదర్ ఫోర్‌కాస్ట్ చేస్తామని అన్నారు. అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌ల వివరాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకి ముందు అనుమతులు తీసుకుని %ఖీూ%, బఫర్ జోన్ లో ఉన్నా.. ఆ నివాసాలను కూల్చబోమని రంగనాథ్ తెలిపారు. కమర్షియల్ బిల్డింగ్‌లపై మాత్రం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్కులు, నాళాలపై అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సోమవారం హైడ్రా దగ్గరకు వచ్చి తమ ఫిర్యాదులను అందజేయవచ్చని పేర్కొన్నారు. హైడ్రా ఎవ్వరికీ %ఉూజ% లు ఇవ్వదని స్పష్టం చేశారు. మధురా నగర్‌లో తాము ఉంటున్న ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇప్పుడు అక్కడ చెరువు లేదని.. అయినప్పటికీ తాము చెరువు కట్టకు కింద కిలోమీటర్ దూరంలో ఉన్నామని స్పష్టం చేశారు. అక్కడ లేని వాటి గురించే చర్చిస్తున్నారని.. ఇటువంటి వాటి గురించి నెగెటివ్‌గా ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు

**ఆక్రమణలపై చర్యలు..**

"27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్ ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అడ్డుకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం" అని రంగనాథ్ వెల్లడించారు.

# జనవరి 7న విచారణకు రండి

-మొదటిపేజీ తరువాయి

విచారణలో ఏసీబీ దూకుడు ప్రదర్శిస్తోంది. ఫార్ములా -ఈ రేసుపై విచారణ రాజకీయ కక్షసాధింపు అనడం అర్థరహితమంటోంది ఏసీబీ. కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం అయిందని ఇందులో వివరించింది. ఏకపక్ష నిర్ణయం తీసుకుని చెల్లింపులు జరిగాయని కోర్టు దృష్టికి తెచ్చింది ఏసీబీ.ప్రభుత్వ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి 54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని ఆరోపణలతో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.! రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుని చెల్లింపులు జరిగాయని కేసులో పేర్కొన్నారు. దీని వల్ల ఈఓఆంపై అదనంగా 8 కోట్ల రూపాయల భారం పడిందని కోర్టుకు తెలిపింది ఏసీబీ. రెండో సెషన్‌కి సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండానే అగ్రిమెంట్ చేసుకున్నారని ఏసీబీ ఆరోపించింది. మొదటి అగ్రిమెంట్‌లో ప్రభుత్వం కేవలం ట్రాక్ నిర్మాణంతో పాటు ఏర్పాట్లు చేసేలా ఉంది. ఇక రెండో సెషన్ అగ్రిమెంట్‌లో ఏర్పాట్లతో పాటు స్పాన్సర్ అమౌంట్ కూడా ఈఓఆం చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది. ఇది జరిగి ఉంటే ప్రభుత్వంపై మరో 600 కోట్ల రూపాయల భారం పడి ఉండేదని ఏసీబీ వేసిన కౌంటర్ పిటిషన్‌లో వివరించింది.ఇక అంతకుముందు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్



వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం సమయం కోరింది. దీంతో తదుపరి విచారణను వాయిదావేసింది హైకోర్టు. అప్పటి వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీచేసింది. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఏ1గా ఉన్నారు కేటీఆర్.

ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్, డిసెంబర్ 28: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులోని వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఏసీబీ అందజేసింది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక శాఖ రికార్డ్స్, హెచ్ఎండీఏ చెల్లింపుల వివరాలు, హెచ్ఎండీఏ చేసుకున్న ఒప్పంద పత్రాలతో పాటు ఎఫ్ఐఆర్‌ను ఈడీకి ఏసీబీ అందజేసింది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌లో కీలక అంశాలను ఏసీబీ ప్రస్తావించింది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగించడంతో పాటు నేరపూరిత దుష్ప్రవర్తనకు కేటీఆర్ పాల్పడ్డారని కౌంటర్లో ఏసీబీ పేర్కొంది. కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ.8 కోట్ల అదనపు భారం పడిందని.. అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దుర్మార్గం అడ్డుకోవడమే అని వెల్లడించింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏసీబీ కౌంటర్‌లో పేర్కొంది. అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది. రాజకీయ కక్షతోనో, అధికారులపై ఒత్తిళ్లతోనో కేసు నమోదు చేశామనడం సరైనది కాదని వెల్లడించింది. మున్సిపల్ శాఖ ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు బిజినెస్ రూల్స్‌ను ఉల్లంఘించారని తెలిపింది. ఎఫ్ఈఓకు చెల్లింపులు జరపాలని స్వయంగా కేటీఆర్ వెల్లడించినట్లు తానే చెప్పారని.. ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ఆలస్యం అయినందున కేసు కొట్టివేయాలని కోరడం సరైంది కాదని ఏసీబీ తెలిపింది. తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చన్న సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయన్న కౌంటర్‌లో ఏసీబీ పేర్కొంది.

# నేతలకు లీగల్ సపోర్ట్

హైదరాబాద్ : పుష్కర కాలం ఉద్యమం. పదేళ్ల పాలన..ఇప్పుడు ఏడాది పాటు అపోజిషన్ రోల్. ఇది బీఆర్ఎస్ హిస్టరీ. చాలా కాలం తర్వాత ఫేస్ చేయన్ని కేసులు ఎదుర్కొంటున్నారు ఆ పార్టీ నేతలు. అధికార పార్టీ మీద దూకుడు మీద పోరాడుతోన్న నేతలందరికీ వరుస చిక్కులు వచ్చి పడుతున్నాయి. దీంతో పార్టీ పరంగా లీగల్ సపోర్ట్ ఇవ్వాలని భావిస్తోంది గులాబీ అధిష్టానం. పోలీస్ కేసుల నుంచి నేతలకు రిలీఫ్ కలిగించేందుకు స్పెషల్ లీగల్ టీమ్‌తో భరోసా కల్పిస్తోంది.క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గులాబీ నేతల వరకు అందరూ పోలీస్ కేసులతో సతమతం అవుతున్నారు. సోషల్ మీడియా పోస్టులు..బహిరంగ స్టేట్‌మెంట్లు ఇచ్చినా ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు గులాబీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద పోరాడుతోన్న తమ పార్టీ నేతలను పోలీసు కేసులతో బెదిరించే ప్రయత్నం జరుగుతోందని బీఆర్ఎస్ మండిపడుతోంది..పార్టీ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఇప్పటికే కేసులు ఎదుర్కొంటున్నారు. లగచర్ల ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లారు. బెయిల్‌పై వచ్చిన తర్వాత ఆయన మరోసారి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో నరేందర్ రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు రెడీ అవుతున్నారట.తెలంగాణ ఉద్యమ సమయం నుంచి గులాబీ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో మిగిలిన రాజకీయ పార్టీల కంటే ఎంతో ముందుండేవారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా అధికార పార్టీ నేతలుగా అదే దూకుడును ప్రదర్శించారు. దాదాపు 12 ఏళ్లపాటు ఉద్యమంలో పదేళ్ల ప్రభుత్వంలో గులాబీ నేతలు హల్చల్ చేశారు. అయితే పార్టీ ఓటమితో ప్రతిపక్షంలోకి వచ్చిన ఏడాదిలోపే కీలక నేతలంతా సైలెంట్ అయిపోయారు. ఉద్యమ సమయం నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరించిన ఎంతోమంది యువనేతలు ప్రభుత్వంపై దూకుడుగా పోరాడేందుకు వెనకడుగు వేస్తున్న



పరిస్థితులు కనిపిస్తున్నాయి.పార్టీలో, ప్రభుత్వంలో చక్రం తిప్పిన నేతలు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుభవించిన ఆ నేతలు ఇప్పుడు సైలెంట్ కావడం వెనుక కారణాలు ఏమిటన్న గుసగుసలు గులాబీ నేతల్లో వినిపిస్తున్నాయి. ఈ సమయంలో నేతలు సైలెంట్‌గా మారడంతో..గులాబీ పార్టీ కూడా రూటు మార్చింది. పార్టీ నేతలకు చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా వారికి అండగా ఉండాలన్న నిర్ణయానికి వచ్చింది.లగచర్ల ఘటనలో జైలుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా రైతులకు న్యాయ సహాయం అందజేసింది పార్టీ. లీగల్ సెల్ బాధితుల పక్షాన భరోసా కల్పిస్తూ అండగా నిలబడుతుంది. అయితే పార్టీ లీగల్ సెల్‌ను మరింత పటిష్టం చేయాలని గులాబీ బాస్ ప్రత్యేక దృష్టి పెట్టారట. అవసరమైతే కీలక కేసుల్లో అత్యున్నత స్థాయి న్యాయవాదులను కూడా నియమించుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారట.ఇటీవల కేటీఆర్‌పై నమోదైన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఢిల్లీకి చెందిన న్యాయవాదిని పార్టీ ఎంగేజ్ చేసింది. కేటీఆర్‌కే కాదు పార్టీకి చెందిన ఏ నేతకు కేసుల పరంగా ఇబ్బందులు వచ్చినా లీగల్‌గా అన్ని విధాలుగా అండగా నిలవాలని భావిస్తోందట. ప్రభుత్వంపై పోరాటం చేసే క్రమంలో కేసులు నమోదైతే..లేక స్కామ్‌లు, అక్రమాలు అంటూ ఇబ్బందులు ఎదురైతే న్యాయస్థానం తలుపు తట్టడమే ఉత్తమని భావిస్తుంది గులాబీ పార్టీ.పార్టీ లీగల్ సెల్‌కు ఇప్పటికే రూ. 10కోట్లు కేటాయించారు గులాబీ బాస్. అవసరమైతే మరిన్ని నిధులు ఇచ్చేందుకు కూడా రెడీగా ఉన్నారట. అంతేకాదు ఢిల్లీ స్థాయిలో కూడా లాయర్లను హైర్ చేసుకోవాలని..న్యాయపోరాటం విషయంలో వెనక్కి తగ్గొద్దని చెబుతున్నారట. ఒకవేళ తాము బయటికి వస్తే పాత కేసులు..గతంలో చేసిన దందాల వెలుగులోకి వస్తాయని భయపడుతున్న నేతలకు లీగల్ ఫైట్‌తో భరోసా కల్పించి..పార్టీని స్ట్రాంగ్‌గా ఉంచాలని భావిస్తున్నారట కేసీఆర్.అందుకే రాబోయే నాలుగేళ్లు ఓ వైపు ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే.. కేసులు నమోదైతే న్యాయ పోరాటానికి కూడా సిద్ధంగా ఉండాలని ఫిక్స్ అయ్యారట. చూడాలి మరి గులాబీ బాస్ వ్యూహం ఎంతవరకు సక్సెస్ అవుతుందో.

## శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలు కాదు..

## ఇవి ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ఉంటుందని గవర్నర్ జిష్ణుదేవ్ తెలిపారు. పుస్తకాలు చదువుతుంటే రచయితతో నేరుగా మాట్లాడుతున్నట్లుగా ఉంటుందన్నారు. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందేనని చెప్పారు. నిరక్షరాస్యులకు ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. నేటి యువత పుస్తకాల వైపు మళ్లేలా పెద్దలు ప్రోత్సహించాలని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో సుమారు 6 లక్షల ఎకరాల్లో 2.5లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా కందులకు మద్దతు ధరతో పాటు అదనంగా 400 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నమ్మించారని అన్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బహిరంగ మార్కెట్‌లో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కందులకు మద్దతు ధర 7,550 ఉండి కానీ బహిరంగ మార్కెట్‌లో 6500 నుంచి 6800 మించి క్వింటాలుకు చెల్లింపు జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రతి క్వింటాలు పైన మద్దతు ధరతో పోలిస్తే రైతులు 800 రూపాయలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉన్నట్లు కనిపిస్తున్నదని అన్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం కంది రైతుల పట్ల నిర్లక్ష్యం వీడి.. వారి గోస తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. అలాగే రైతులకు మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పదవుల కోసం పడిగాపులు

-మొదటిపేజీ తరువాయి

నేతలందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటానని పీసీసీ చీఫ్ చెబుతున్నా..అది ఇంకా కార్యరూపం దాల్చడం లేదు. దీంతో పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలకు కూడా నిరాశ తప్పడం లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం లేదు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కొలిక్కి తేవడం లేదు. దీంతో పదవుల రేసులో ఉన్న నేతలకు రోజులు భారంగా గడుస్తున్నాయట.అధికారంలో ఉన్నామని ఆనంద పడాలో..పదవి లేదని బాధపడాలో తెలియకపైకి మాత్రం హ్యాపీగానే ఉన్నట్లు కలరింగ్ ఇస్తున్నారట. లోలోపల..తమ అనుకున్న వాళ్ల దగ్గర మాత్రం ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కుతున్నారట. ఎందిరి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిపోయింది.. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ..నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయకపోతే..గ్రామాల్లోకి వెళ్తే క్యాడర్‌కు, ప్రజలకు ఏమని సమాధానం చెప్పుకోవాలంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారట.రకంగా కక్కలేక మింగలేక అన్నట్లుగా ఉండట కొందరు నేతల పరిస్థితి. తెల్లారి లేస్తే పార్టీ కోసం గళం విప్పుతున్నా..చెప్పుకుందామంటే ఓ హోదా లేకపాయే ఇదెక్కడి బాధరా నాయనా అని ఫీల్ అవుతున్నారట. అట్లని బయటపడకుండా కవర్ చేసుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు కన్ఫ్యూజన్‌లో పడిపోయారట. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా..ఇంకా పదవులు దక్కకపోతే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి..అపోజిషన్ బీఆర్ఎస్‌ను ధైర్యంగా ఢీకొట్టేదేలా అని ప్రశ్నిస్తున్నారట.క్యాబినెట్‌లో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నా ఫుల్ ఫిల్ చేయడం లేదు. ముందు లోక్ సభ ఎన్నికలు అన్నారు..తర్వాత దసరా అన్నారు..దీపావళి కూడా అయిపోయింది. ఇప్పుడు మూహూలు అంటున్నారు. సంక్రాంతి తర్వాత కూడా మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందా అంటే డౌటే అంటున్నారు హస్తం పార్టీ లీడర్లు. సీఎం రేవంత్ పలుమార్లు ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలతో చర్చించినా క్యాబినెట్ విస్తరణ ఇంకా కొలిక్కి రాని అంశంగానే మిగిలిపోయిందంటున్నారు.ఉమ్మడి జిల్లాలు..సామాజిక సమీకరణాలను ఆధారంగా క్యాబినెట్ విస్తరణ చేయాలని భావించారు. కానీ ఆశావహులు ఎక్కువగా ఉండటం..క్యాస్ట్ ఈక్వేషన్స్ సెట్ కాలేదట. ఇవన్నీ ఒక ఎత్తైతే ముఖ్యనేతల మధ్య సయోధ్య కుదరకపోవడం వల్ల క్యాబినెట్ విస్తరణ ఆలస్యమవుతోందట. కీలక నేతలు ఎవరికి వారు తమ వర్గానికే పదవులు ఇవ్వాలని పట్టుపడుతుండటంతో..హస్తిన పెద్దలు కూడా చేతులు ఎత్తేశారట.రాష్ట్ర స్థాయిలో నేతలు మాట్లాడుకుని ఓ నిర్ణయానికి రావాలని ఢిల్లీ పెద్దలు సూచించినట్లు టాక్. దీంతో క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్ ఎటూ తేలని అంశంగా హోల్డ్‌లో ఉండిపోయిందంటున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు భర్తీ చేయాల్సిన డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి.ముఖ్యమైన నేతల ఇగో పంచాయితీ.. తమకు పదవులు దక్కకుండా చేస్తుందని అంటున్నారట దిగువ స్థాయి నేతలు. పార్టీ అధికారంలోకి వస్తే నామినేటెడ్ పోస్ట్‌తో తమకు ప్రోటోకాల్ ఉన్న పదవి వస్తుందని ఆశలు పెట్టుకుంటే..ఏడాది అయినా ఇప్పటివరకు ఏం దక్కలేదని దిగాలుగా ఉండిపోతున్నారట కొందరు నేతలు. అయితే మొదటి విడతలో భాగంగా 38 మందికి ఒకేసారి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు.మధ్యలో ప్రభుత్వ సలహాదారు, డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీ చేశారు. ఇదంతా పూర్తయి దాదాపు ఆరు నెలలు అయిపోతోంది. ఇంకా ప్రభుత్వంలో 30కి పైగా నామినేటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని కూడా త్వరలోనే భర్తీ చేస్తామని గతంలో హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్నా..నామినేటెడ్ పోస్టుల అంశం కొలిక్కి రావడం లేదు. దీంతో అధికారం ఉన్నప్పుడు కూడా పట్టించుకోకపోతే తమ పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్నారట లీడర్లు. అయితే లోకల్ బాడీ ఎన్నికలల్లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తున్నారట. ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా హామీ ఇస్తున్నారు.అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో పదవుల భర్తీ ఆలస్యం అవుతుండటంతో..తెలంగాణ కాంగ్రెస్ నేతలు పూర్తి నిరాశ నిస్పృహలో ఉన్నారన్న చర్చ జరుగుతోంది. అయితే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లే ముందే..నామినేటెడ్ పోస్టుల భర్తీ..వీలైతే మంత్రివర్గ విస్తరణ చేయాలని భావిస్తున్నారట. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందడుగు వేయడం లేదన్న టాక్ వినిపిస్తోంది. చూడాలి మరి హస్తం నేతల ఆశలు ఎప్పుడు నెరవేరుతాయో.

## ఇందిరమ్మ ఇళ్ల డేటా ఎంట్రీ సమస్యకు పరిష్కారం..

కరీంనగర్ : అవసరం మన ఆలోచనలకు పదును పెడుతుంది. ఆవిష్కరణలవైపు అడుగులు వేయిస్తుంది. సమస్యలకు పరిష్కార మార్గం వెతుకుతుంది. ప్రపంచంలో చాలా వరకు ఇలా ఆవిష్కృతమైనవే. ఏదైనా ఆవిష్కరించాలి అంటే.. అందుకు సైంటిస్టే కానవసరం లేదు. అవసరం మన ఆలోచనలకు పదును పెడుతుంది. సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా ఆలోచింప జేస్తుంది. ఈ క్రమంలో ఆవిష్కరణలవైపు అడుగులు వేయిస్తుంది. సృష్టిలో కొన్ని సహజ సిద్ధంగా పరిష్కార మార్గాలు చూపితే.. చాలా సమస్యలకు మనిషే పరిష్కారం కనుగొన్నాడు. అందుకే ఆది మానవుల కాలం నుంచి ఆధునిక మానవుడిగా ఎదగగలిగాడు. ఇక నేటి తరం యువత సమస్యల పరిష్కారానికి అనేక మార్గాలు కనిపెడుతోంది. పిల్లలు కూడా తమ మెదడుకు పదును పెట్టి ఆవిష్కరణలు చేస్తున్నారు. చదువుకున్న జ్ఞానంతో కొత్త కొత్త ఆవిష్కరణలతో ప్రతిభ కనబరుస్తున్నారు. రెండేళ్ల క్రితం వేములవాడకు చెందిన బాలుడు ధాన్యం ఆరబోస్తున్నప్పుడు ఎత్తే చిన్న పరికరం తయారు చేశాడు. దీంతో తన తండ్రి సమస్యకు పరిష్కారం కొనుగొన్నాడు.ఇక ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ పని తప్పించుకుందామని చూస్తారు. కరెంటు పోయినా, ఇంటర్నెట్ అవాంతరాలు ఏర్పడినా ఖాళీగా ఉంటారు. ప్రజలు ఇబ్బంది

# మొబైల్ ఫోన్ పోతే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ రికవరీ

**పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అందించిన జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్**




**మెదక్,డిసెంబర్28(సూర్య రేఖ)** మొబైల్ ఫోన్ మిస్ అయిన తిరిగి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పొందవచ్చని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్ తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..మెదక్ పట్టణానికి చెందిన అక్బర్ అలీ అనే వ్యక్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు చేసుకున్నాడు. ఫోన్ నెంబర్ ను,ఐఎమ్ఇఐ నెంబర్ ను సిఇఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు.శనివారం ఫోన్ దొరికిన అతని వద్ద నుంచి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే,గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఇఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని,ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే ప్రతి పోలీసుస్టేషన్ లో ఓ పోలీసు అధికారిని ఈ సీఈఐఆర్ పోర్టల్ కు బాధ్యతాధికారిగా నియమించడం జరిగిందని,బాధితుడు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఫోన్ ను పొందే అవకాశం ఉంటుందన్నారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనవద్దని సూచించారు.ఈ ఫోన్ కనిపెట్టడానికి కష్టపడిన హెడ్ కానిస్టేబుల్ లాయక్ అలీని, కానిస్టేబుల్ మహేందర్ గౌడ్లను ఈ సందర్భంగా అభినందించారు.

## ఉనికి కోసం కాంగ్రెస్ ఉరుకులాట

'ఉనికిని కాపాడుకోవాలా? పూర్వవైభవం సంపాదించడానికి దారులు వెతకాలా?'.. భారత పూర్వ పాలకపక్షం కాంగ్రెస్ పార్టీని ఇప్పుడు పీడిస్తున్న కీలక ప్రశ్నలివే. దక్షిణాదిన గుండెకాయ వంటి ప్రధాన రాష్ట్రం తెలంగాణలో పదేండ్ల విరామం తర్వాత 2023 శీతాకాలంలో జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ఈ జాతీయపక్షానికి 2024 వేసవి నుంచి అన్నీ ఎన్నికల ఎదురుదెబ్బలే తగిలాయి. దశాబ్దం తర్వాత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ గుర్తింపు పొందింది. ఎట్టకేలకు రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేత అయ్యారు. గత రెండు పార్లమెంటు ఎన్నికల్లో వరుసగా 44, 52 సీట్లకే పరిమితమైన ఆ పార్టీ పదేండ్లలో జాతీయపక్షమా? ప్రాంతీయపక్షమా? అంటే చెప్పలేని స్థితికి చేరుకున్నది. పార్లమెంటు లోపల,

## సీఎం కప్ రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు రామాయంపేట క్రీడాకారులు






**డిసెంబర్ 31 నుండి 2 జనవరి వరకు పోటీలు**
**ఉమ్మడి జిల్లా నుండి పేటకు చెందిన ముగ్గురు అర్చరి ప్లేయర్స్**

**రామాయంపేట,డిసెంబర్28(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర సీఎం గ్రామ మండల,పట్టణ,జిల్లా స్థాయిలో జరిగిన అనంతరం ఈనెల 31 నుండి జనవరి 3 వ తేదీ వరకు రాష్ట్రంలోని వివిధ పట్టణాల్లో వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర విలువిద్య పోటీలకు రామాయంపేట పట్టణం నుండి పాల్గొన్న విలువిద్య క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఏకగ్రీవంగా రాష్ట్రస్థాయికి ఎంపిక జరిగిందని జిల్లా క్రీడా కార్యాలయం నుండి రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలు జరిగే ఖమ్మంకు పంపించడం జరుగుతుందని ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ నిర్వహించ డం జరిగిందని జిల్లా క్రీడా కార్యాలయం అధికారులు తెలిపారు.ఈ పోటీలకు ఓపెన్‌టు పోటీలలో పేటకు చెందిన చిర్రసత్యనారాయణ, కస్తూరి హర్షవర్ధన్,పుట్టి చిన్ను సాయి పాల్గొనడానికి శనివారం సాయంత్రానికి ఖమ్మం వెళ్లనున్నట్లు క్రీడాకారులు తెలిపారు.పోటీలలో పాల్గొనటమే కాకుండా మెదక్ జిల్లా పేరు ప్రఖ్యాతలు నిలిపేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

# మానవాళిని కుదిపేయనున్న పెనుసవాళ్లు

ప్రపంచ జనాభా 2024కు వీడ్కోలు పలుకుతూ రానున్న 2025లోకి కోటి ఆశలతో ప్రవేశిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి ఎదురు చూస్తున్నది. ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరం-2025లోకి అడుగిడుతున్న సంధికాలంలో ఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతి కష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్-30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది. మరో వైపు ఉక్రెయిన్- రష్యా, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాలతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ 2025లోనైనా కాల్పుల విరమణలతో చక్కటి పరిష్కారాలు దొరకాలని ఆశ పడుతున్నది. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు, వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్-30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025 నాటికి మూడు దశాబ్దాలు పూర్తి కావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొన వచ్చును. అత్యంత ప్రమాదకర మానవ హక్కుల హననాలను పరిచయం చేస్తున్న యుద్ధాలతో గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకు పడడంతో పాటు సూడాన్, సిరియా లాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొని ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్ల, గాజా దాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు/పిల్లలు/వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. శరణార్థుల్లో 50 శాతం వరకు ఉక్రెయిన్, సిరియా, అఫ్ఘానిస్థాన్ అభాగ్యుల ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతాల్లో మానవాళి, ముఖ్యంగా పిల్లలు, మహిళలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని కొన ఊపిరితో బతుకులు ఈడుస్తున్నారు. ఈ సంక్షోభాలతో ప్రపంచ జనాభా గత కొన్ని ఏండ్లు/మాసాలుగా ప్రభావితం కావడం, చమురు/ఆహార ధాన్యాలు/వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. సిరియాలో ఇటీవల అరాచక పాలన అంతం కావడంతో సత్వరమే ఆ దేశంలో న్యాయం, పునర్నిర్మాణం, వ్యక్తిగత స్వేచ్ఛ, సమాన అవకాశాల కల్పన జరగాలని ఎదురు చూస్తున్నాం. 2024లో హైతీ, మయన్మార్, యెమన్‌లలో ఏర్పడిన అస్థిరత్వానికి అంతర్జాతీయ చొరవతో పాటు 2025 చక్కటి పరిష్కారాలు చూపాలి. వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్-30 సదస్సును 2025లో బ్రెజిల్, బేలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురు చూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. కలుషిత నీటితో 2.1 బిలియన్ల పేదలు బతుకులు ఈడుస్తున్నట్లు తేలింది. పురుషులతో సమానంగా మహిళలు, బాలికలకు ఉచిత నిర్బంధ విద్య, మాతాశిశు బాలికల ఆరోగ్య సంరక్షణ చర్యలు, మహిళలు/బాలికల కదలికలకు సమాన స్వేచ్ఛ ఇవ్వడం, బాలికలను కార్మికులుగా మార్చడాన్ని నిరోధించడం, బాలికలు/మహిళల అక్రమ రవాణాతో పాటు వేశ్య వృత్తిలోకి నెట్టడం, ఉద్యోగ ఉపాధుల్లో లింగ సమానత్వ వేతనాలు చెల్లించడం, మహిళలకు నిర్ణయాధికారాలు ఇవ్వడం, వంటింటి కుందేలును బయటకు రప్పించడం, మహిళా లోకానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం లాంటి ప్రధాన అంశాల్లో చొరవ చూపడానికి 2025 వేదిక కావాలి. రెండవ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాల నేపథ్యంలో 1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయడం చూసాం. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా అనేక వాంఛనీయ, అవాంఛనీయ మార్పులు చోటు చేసుకున్నాయి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటి వరకు ఐరాస పాత్ర చాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. నేడు జరుగుతున్న రెండు భీకర యుద్ధాలను అదుపు చేయడం, పలు దేశాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కట్టడి చేయడం లాంటివని తక్షణావసరాలుగా ఐరాస భావించి ముందడుగులు వేయాలి.

మనిషి స్థానాన్ని రోబోలు ఆక్రమించనున్నాయి. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగం లేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించే వరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం, దక్షిణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలలతో పాటు గత కొన్నేళ్లుగా మానవాళినా వెంటాజుతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్య పరిరక్షణ, నీటి కాలుష్యం, నగరాల్లో గాలి కాలుష్యం, నేల ఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవ వైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్ నేరాల విష వలయాలు, అంటువ్యాధుల దాడి, కోవిడ్-19 లాంటి మహమ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్ర ప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమ సుస్థిర భవితను తామే రచించుకోవాలి. 2025 ఏడాదిని రానున్న చరిత్రలో గుర్తుంచుకునే విధంగా ప్రతి ఒక్కరి సాధికారత దిశగా పటిష్ట అడుగులు పడాలి.

## లక్ష్మాపూర్ లో చెరువు అలుగుకుంట కాలువ ధ్వంసం..

**రైతు పొలాలకు తీరని నష్టం..**




**రామాయంపేట,డిసెంబర్28(సూర్య రేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి సాయాగౌడ్ అనే రైతు చెరువు అలుగుకుంట కాలువను పూర్తిగా ధ్వంసం చేసి పూడ్చి వేశారంటూ మండల తహశీల్దార్ రజని కుమారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ..లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న ఊర చెరువు అలుగు నీళ్లు తిమ్మయ్య గారి కుంట అలుగు కాలువ నీళ్లు పోయే దగ్గర తమ పక్క భూమి వాళ్ళు కాలువను పూర్తిగా ధ్వంసం చేసి పూడ్చి వేశారని తెలిపారు.అదే కాకుండా తమ పట్టా సర్వే నెంబర్ 226 అ1,227 ఇ/3 గల భూములో నుండి నీళ్ళు పోయే విధంగా చేశారని పేర్కొన్నారు.ఈ విషయమై తాను మండల తహశీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కాల్వ పూడ్చడం వల్ల లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న 100 మంది రైతుల పంట పొలాలకు సాగుకు అవసరమయ్యే నీళ్లు అందక నష్టపోతారని పేర్కొన్నారు.ఇప్పటికైనా కాల్వ పూడ్చిన దాన్ని అధికారులు చొరవ తీసుకొని కాలువ తీసి రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా ఎన్నికల సహాయ ఇంచార్జ్‌కు నూతన బూత్ అధ్యక్ష కమిటీల పత్రాల అందజేత



**ఉప్పల్,డిసెంబర్28(సూర్య రేఖ)** రామాంతపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీల పత్రాలను శనివారం జిల్లా ఎన్నికల సహా ఇంచార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్ కు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు,డివిజన్ ఇంచార్జ్ ముత్తినేని జగదీష్ లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో రామాంతపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా ఎన్నికల సహ ఇంచార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్ కు రామంతపూర్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమార స్వామి,ఉలుగొండ నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్టు



**రామాయంపేట,డిసెంబర్28(సూర్య రేఖ)** గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు.వివరాల ప్రకారం. మెదక్ ఎక్సైజ్ జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించు కొని శాఖపరంగా జరిపే ప్రత్యేకంగా కార్యక్రమాలకు అనుగుణంగా శనివారం చిన్నశంకరంపేట మండలంలో నిర్వహించిన దాడులలో రాధా స్టీల్ కంపెనీ దగ్గరలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారంతో దాడులు జరపగా రాజేష్ రిషిదేవ్ అనే వ్యక్తి దగ్గర 190 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్టపరంగా గంజాయిని కలిగి ఉండడం,అమ్మడం నేరమని ఆ వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ దాడులలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ రాణి,ఎస్సై విజయసిద్ధార్థ,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దుర్గారెడ్డి,కానిస్టేబుళ్లు వెంకటేశం స్వామి,దినేష్,శ్రీకాంత్,రాకేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో లక్ష మంత్రార్చన..



**పెద్దపల్లి,డిసెంబర్ 28 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ఆలయ మండపంలో అయ్యప్ప స్వామి సహస్ర నామాలలోని ఒక మంత్రమైన ఓం వేట శాస్త్రే నమః అనే పదంతో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములతో లక్ష సార్లు ఈ మంత్రాన్ని 1.30 గంటల పాటు ఏక ధాటిగా విరామం లేకుండా నామ స్మరణ శ్లోకాలు పారాయణం చేశారు. అనంతం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పండితులు కుటుంబరావు, అనిల్, కోటేశ్వరరావు,అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు సత్యం, రఘు, అనుదీప్, సాయి, రాజు,రాజేష్,స్థానిక భక్తులు పాల్గొన్నారు,

# భారతదేశ చరిత్రలోనే మొదటిసారి రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్





**గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,డిసెంబర్28(సూర్యరేఖ)** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ మల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ మల్లాపూర్ డివిజన్ శ్రేణులు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆశయాలను సాధిద్దామని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.వివిధ హోదాలలో పని చేసిన మన్మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక సంస్కరణలు రూపొందించారని అన్నారు.పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం,ఆహార భద్రత పథకాలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార, వర్తక పెట్టుబడులను ఆకర్షించారని అన్నారు. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు.2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.రాష్ట్ర విభజన అనుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీజీ సుదర్శన్,సద్గుణ,శ్రీకాంత్ రెడ్డి, రాజుగౌడ్, రాజేష్, జోష్, జానీబాయ్,శ్రీనివాస్, మైథిల్, సంపత్, వెంకటేష్, మహేష్, రఫిక్,పవన్, శ్రీను, అజీమ్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ఖరీదు ఇద్దరి యువకుల బలి..



**హైదరాబాద్,డిసెంబర్ 28(సూర్యరేఖ)** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు మృత్యువాత పడ్డారు.బైక్ అతివేగంగా నడపడమే ఈ ఘటనకు కారణమని పోలీసులు అనుమానిస్తు న్నారు.బోరబండకు చెందిన ఆకాంక్ష్, రఘుబాబు,అనే ఇద్దరు యువకులు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్,వెళ్లే క్రమంలో పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో వీరి బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..




**నిజాంపేట,డిసెంబర్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన ఉషన్న రామయ్యశ నివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి,రూ. 5 వేలను మృతుని కుటుంబానికి అందించారు. కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కోండల్ రెడ్డి తన వంతు సాయంగా రూ.3 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్



**నిజాంపేట,డిసెంబర్28(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీశైలం,గత కొద్ది రోజుల క్రితం అప్పుల బాధతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,ఆలయ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, రమావత్ రాజు,మాలావత్ బాబు,డైరెక్టర్ బాజా రమేష్,కాంగ్రెస్ నాయకులు అక్కపల్లి అబ్బా రెడ్డి,నంద్యాల యాదవ రెడ్డి,బాజా నాగరాజు, మల్లేష్,రాములు,బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి..

**లీలా గ్రూపు చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆర్థిక సాయం..**



**రామాయంపేట,డిసెంబర్28(సూర్యరేఖ)** సీనియర్ జర్నలిస్ట్ పాతూరి నర్సాగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. అంత్యక్రియలు అయన స్వగ్రామం రామాయంపేట మండలం నస్కల్ గ్రామంలో శనివారం జరిగాయి. మెదక్ లో ప్రజాశక్తి, ఆంధ్రప్రభ విలేకరిగా అనేక సంవత్సరాలపాటు ఆయన పనిచేశారు.నర్సాగౌడ్ మరణం విషయం తెలుసుకొని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి.శ్రీనివాస్ శర్మ,జర్నలిస్టుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు నస్కల్ గ్రామానికి చేరుకొని అంత్యక్రియలో పాల్గొన్నారు.అలాగే జర్నలిస్టుల ద్వారా విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా రూ.5 వేలు ఆయన కుమారులకు అందజేసారు.అంత్యక్రియల్లో స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బల్ల యాదగిరి,టీయూడబ్ల్యుజ్ నాయకులు శ్రీధర్, చంద్రపు అమరేందర్ రెడ్డి,పాతూరి రమేష్ గౌడ్,వూ డెం దేవరాజు,మద్దెల సత్యనారాయణ,రామారపు యాదగిరి,కట్ట ప్రభాకర్,రాగి లింగం,రాధా కిషన్, రాజు,చంద్రం గౌడ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు. కాగా జర్నలిస్టు నర్సాగౌడ్ మృతి పట్ల ఐజెయూ సభ్యులు బుక్క అశోక్,సోషల్ మీడియా కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు సంతాపం తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ ఈటెల రాజేందర్..



**బొల్లారం,డిసెంబర్28(సూర్యరేఖ)** బొల్లారంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపీ ఈటల రాజేందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది తో మాట్లాడి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఎంపి ఆరా తీశారు.సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని రోగులకు సూచించారు. అలాగే రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్లను కోరారు. అనంతరం రోగులతో మాట్లాడి ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.ఆసుపత్రి పారిశుధ్యంపై ఎంపీ ఈటల రాజేందర్ పలు సూచనలు డాక్టర్లకు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,డిసెంబర్28(సూర్యరేఖ)** నాచారం సావర్కర్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం పురస్కరించుకొని జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బండ శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జనశేఖర్,మలేష్ యాదవ్, ముత్యంరెడ్డి విఠల్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్, భూపాల్ రెడ్డి,రామ్ చందర్, టేకి రాజశేఖర్, మల్లికార్జున్, యూసుఫ్,శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, బాలరాజ్, శ్రీనివాస్,లడ్డు, శివ, ఐలయ్య, పిడి మూర్తి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై తిరుపతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు...




**హైదరాబాద్,డిసెంబర్28(సూర్యరేఖ)** ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతిని నీరుకుళ్ళ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుత సంగీత మహేందర్, మండల నాయకులు పిట్టల రాజకుమార్, మానగాని రాకేష్,మానగాని గోపాల్,అనుచందర్,ఆర్షం మహేందర్,అనిల్,ఉడుత సురేష్,తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అంబారీ ఊరేగింపు

**టి.రమణ గురుస్వామి సన్నిధాన స్వాముల ఆధ్వర్యంలో**

**ఉప్పల్ డిసెంబర్ 28 (సూర్యరేఖ)** స్వామి శరణం అయ్యప్పా. శరణం..శరణం అయ్యప్పా అంటూ అయ్యప్ప స్వాములు చేసిన భజన శరణు ఘోషలతో ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నారు.శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అంబారీ ఊరేగింపు శుక్రవారం రాత్రి టి రమణ గురుస్వామి సన్నిధాన స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.శివం మోటార్స్ వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేసి అంబారీ ఊరేగింపుకు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భజన చేస్తూ స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో స్వాగతించారు.స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అంబానీ ఊరేగింపులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఏ.శ్రీనివాసులు,కే బ్రహ్మయ్య ఆర్. మాధవ్, ఎం.సురేష్, ఎం.సుబ్బారావు, నరసింహ, సీతారామయ్య, వెంకటసుబ్బయ్య హెచ్.వి సుబ్బారావు, జి.శ్రీనివాస్ రెడ్డి లతో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

**కొల్చారం,డిసెంబర్ 28 (సూర్యరేఖ)** పోతంశెట్టిపల్లి శివారులోని మంజీరానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభించింది. గ్రామస్తులు,కొల్చారం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుంచి ఏడుపాయలకు వెళ్లేదారిలో మొదటి బ్రిడ్జి సమీపంలో సుమారు 40- 50 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మంజీరా నది నీటి మడుగులో లభించింది.గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎరుపు రంగు బనీన్,నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు ఏఎస్ఐ తెలిపారు. పోతంశెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తారసింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

**విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్ళు..**

**ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్**




**ఇబ్రహింపట్నం,డిసెంబర్28(సూర్యరేఖ)** గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే.. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సర్కార్ సైతం అదే బాటలో నడుస్తూ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ అన్నారు. ఇబ్రహింపట్నం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం పాలకుల నిర్లక్ష్యం,స్వార్థ పూరిత ఆలోచనలతో ఆర్థిక సంక్షోభంలో సతమతమవుతుందన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లు సమస్యల కుంపటిగా మారాయన్నారు.రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏబీవీపీ విద్యార్థుల సమస్యల పక్షాన ఉద్యమిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో విద్యను 14 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణలో కేవలం 7శాతం నిధులు మాత్రమే కేటా యించారన్నారు.గురుకులల్లో విద్యార్థులు ఫుడ్ ఫాయిజాన్ కి గురై మృతిచెందిన ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు.ప్రేవేటు యూనివర్సిటీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఎక్కడ విద్యార్థుల సమస్యలుంటే అక్కడ ఏబీవీపీపోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ సర్కార్ ను గద్దె దించేవరకు పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దొంతగోని శివకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్,నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, అశ్వంత్, అజయ్, జశ్వంత్, ఆదిత్య, ఆకాష్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప దేవాలయంలో ఘనంగా మల్లారెడ్డి గురుస్వామి 18వ మహా పడిపూజ.





**రామాయంపేట డిసెంబర్ 28(సూర్య రేఖ)** "హరివరాసనం విశ్వమోహనం. హరిదదీశ్వరం. ఆరాధ్యపాదుకం.హరివి మర్ధనం. స్వామీ నిత్యనర్ధనం. హరిహరాత్మజం దేవమాశ్రయే శరణమయ్యప్పా. స్వామి శరణమయ్యప్పా." అంటూ అయ్యప్ప భక్తుల శరణుఘోషతో దేవాలయం అంత మారుమోగింది.ప్రతి సంవత్సరం కోట్లాది మంది భక్తులు అయ్యప్పస్వామి మాలధారణతో తరిస్తుంటారు.అతి కఠినమైన నియమాలతో నిత్యం అయ్యప్పస్వామిని ఆరాధిస్తూ మండల దీక్షలు తీసుకుంటారు. బ్రహ్మచర్యం... ఏకభూక్తం. నేలపైనే పడుకోవడం వంటి దినచర్యలతో అత్యంత భక్తి శ్రద్ధలతో మణికంఠుడిని పూజిస్తారు. మెదక్ జిల్లా రామాయంపేట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మల్లారెడ్డి గురుస్వామి 18వ మహా పడిపూజ. పల్లె జితేందర్ గురు స్వామి. మర్కు నగేష్ గురుస్వామి, కృష్ణమూర్తి గురుస్వామి, ఉదయ్ గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జితేందర్ గురుస్వామి,నగేష్ గురుస్వామిలు మాట్లాడుతూ. గౌరీగారి మల్లారెడ్డి 18వ సారి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామాయంపేట అయ్యప్ప స్వామి దేవాలయంలో శబరిమల క్షేత్రంలో ఉన్న దేవాలయం ఉన్న విధంగా ఉంటుందని భక్తుల ఇలవేల్పుగా రామయంపేట అయ్యప్ప స్వామి దేవాలయం విరాజిల్లు



తుందని,మహా మండల పూజ కార్యక్రమం మహా 18 మహా పడిపూజ వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు నిండుగా ఉంటాయన్నారు.అనంతరం మల్లారెడ్డి గురుస్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు,మహా అన్న ప్రసాదం అందజేయడం జరిగింది.ఈ ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప కీర్తనలతో భజనలతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న " రాజునాయక్"






**సేవారంగంలో నిరంతర సేవకుడికి వరించిన అత్యున్నత పురస్కారం డాక్టరేట్ రావడంతో మరింతగా బాధ్యత పెరిగింది..**
**మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్**
**మాతృమూర్తి పేరుతో ఫౌండేషన్ స్థాపించి మరింత సేవలు అందిస్తాం..**

**యాచారం,డిసెంబర్28(సూర్యరేఖ)** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి అనుసంధానమైన బొల్లిగుట్ట తండాకు చెందిన మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజు నాయక్ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు.తమిళనాడు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పురస్కారం ప్రదానం అందించారు.ఎలాంటి ఆపద వచ్చిన, ఆపద ఉందని తెలిసినా తను అండగా ఉన్నానంటూ ముందుకు వచ్చి తనవంతు ఆర్థిక సాయం అందించే గొప్ప మనసుకు డాక్టరేట్ పట్టా రావడం ఒక నిదర్శనం.నిరుపేదల కుటుంబంలో పుట్టి రాజకీయ ప్రస్థానంలో సర్పంచిగా మొదలై ఎంపీటీసీ గెలిచి ఎంపీపీగా యాచారంలో తన ప్రత్యేక స్థానం సంపాదించాడు.రాజకీయంతో పాటు సేవా రంగంలో కూడా తన ఉనికి చాటాడు.వైద్య శిబిరాలు,కంటి వైద్య శిబిరాలు, రక్తదానంతోపాటు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆపదలో ఉన్న వ్యక్తికి,అండగా ఉంటూ,తనదైన శైలిలో ప్రజా నాయకునిగా ముద్ర వేసుకున్నారు.ప్రేమే మార్గం సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా సేవా కార్యక్రమాలు మాత్రం ఎక్కడ ఆపలేదు. డాక్టర్ రాజు నాయక్ మాట్లాడుతూ... ఎవరికి ఆపద వచ్చినా తన మాతృమూర్తి ఫౌండేషన్ స్థాపించి ప్రాంతాలతో సంబంధం లేకుండా మరిన్ని సేవా కార్యక్రమాలు తనకు సాధ్యమైనంతవరకు నా వంతుగా సహాయం చేస్తానని తెలిపారు.డాక్టరేట్ రావడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.డాక్టరేట్ పట్టా సాధించినందుకు రాజనాయక్ కు మాజీ ఎమ్మెల్యేలతో పాటు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు,ప్రజలు అభినందించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నిజాంపేట,డిసెంబర్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం తాండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా అశ్విని,డీఈఓ గావిశ్వనాథ్, ఎంఈఓగా సుశాంత్,లు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన, సోని, గ్రామ కార్యదర్శి అరిఫ్ఉస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణ పనులకు రైతులు సహకరించాలి



**ఆర్డిఓ**

**రామాయంపేట,డిసెంబర్ 28(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం గుండా ఎల్కతుర్తి నుండి మెదక్ వైపు వెళ్తున్న జాతీయ రహదారి పనులు చేపట్టడం కోసం మెదక్ ఆర్డిఓ రమాదేవి మండల తహసిల్దార్ కార్యాలయంలో రోడ్డు కాంట్రాక్టర్లతో రైతులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రామాయంపేట మీదుగా మెదక్ వెళ్తున్న జాతీయ రహదారి పనులకు రైతులు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా సహకరించాలని ఆమె తెలిపారు.రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తాము కూడా అన్ని విధాలుగా సహకరిస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి, జాతీయ రహదారి డిఈ.అన్నయ్య,ఆర్ఐ.గౌసోద్దీన్,గోపి. మండల సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం...

**బాలానగర్ సీఐ నరసింహరాజు**



**బాలానగర్,డిసెంబర్ 28(సూర్యరేఖ)**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని బాలానగర్ ఇన్స్ స్పెక్టర్ నరసింహరాజు అన్నారు.రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఇన్స్ స్పెక్టర్ నరసింహారాజు ప్రారంభించారు.నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని ఒక్క సీసీ కెమెరా వెయ్యి డేగ కళ్ళతో సమానమని సీఐ నరసింహరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ గిరినగర్ పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ సాఫ్ట్ వేర్ ఉద్యోగి..



**కూకట్ పల్లి,డిసెంబర్28(సూర్యరేఖ)** ఖమ్మం నుండి అక్రమ రవాణా ద్వారా గంజాయి తీసుకువచ్చి కూకట్ పల్లిలో గంజాయి విక్రయిస్తున్న సంతోష్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగిని పోలీసులు పట్టుకున్నారు.వసంతనగర్ బస్ స్టాప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.రమేష్ వద్ద నుండి 1.1 కేజీల గంజాయితో పాటు సెల్ ఫోన్ సీజ్ చేశారు. ఖమ్మం నుండి గంజాయి తీసుకొస్తున్నాడననే పక్క సమాచారం ఎస్ వోటి పోలీసులకు అందడంతో మెరుపు దాడి చేసి సంతోష్ ని అందుపులోకి తీసుకున్నట్లు ఎస్ వోటి పోలీసులు తెలిపారు. సంతోష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ వోటి పోలీసులు తెలిపారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గణేష్...



**తాడ్ బండ్,డిసెంబర్28(సూర్యరేఖ)** తాడ్ బండ్ ప్రముఖ హనుమాన్ ఆలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆధ్యాత్మిక చింతనను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే వెంట పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ,మంచినీటి సమస్యలపై సమీక్ష నిర్వహించిన

**కార్పొరేటర్ శాంతిసాయి జనశేఖర్**



**ఉప్పల్,డిసెంబర్ 28 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ లోని వివిధ కాలనీలలో చాలాకాలంగా నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి కొత్తగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని జలమండలి మేనేజర్ సిరాజ్ ను కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్ సూచించారు. శనివారం జలమండలి మేనేజర్ సిరాజ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.నాచారంలో దాదాపు 95 శాతం మంచినీటి సమస్యలు పరిష్కారమయ్యాయి. మిగిలిన కొద్ది ప్రాంతాలలో పైప్ లైన్లు మార్చే అవసరం ఉండడంతో వాటి కూడా ప్రతిపాదనలు తయారు చేయించడం జరిగింది.అలాగే పూడిక తీసిన వెంటనే మట్టి కుప్పలు తొలగించాలని జలమండలి మేనేజర్ సిరాజ్ కు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్,సివరేజ్ సూపర్వైజర్ రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ మండలంలో...ప్రైవేట్ పాఠశాలల
# స్నేహభావకాలు అభినందనీయం






**గుర్తింపు పొందిన పాఠశాలల మండల స్థాయి క్రీడోత్సవాల్లో ఎంఈఓ కె.శంకర్ రాథోడ్..**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 28** చిన్నారులను ఆట,పాటలతో కూడిన ప్రదర్శనల పట్ల ఆకర్శితులను చేస్తూ వారిలో చదువుపై ఆసక్తి కలిగించేలా ప్రోత్సహించాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్ సూచించారు. రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తమ తమ పాఠశాలల మధ్య పోటీతత్వ పోకడలను పక్కన పెట్టి మండల స్థాయి క్రీడా పోటీలను ఉమ్మడిగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. శనివారం రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో అత్తాపూర్ రాంబాగ్ సమీపంలోని హైదరాబాద్ స్కాట్స్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయిల క్రీడోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ... తాను మొదటి సారి ప్రైవేట్ పాఠశాలలు ఉమ్మడిగా కలసి మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం చూస్తున్నాన్నారు. ప్రైవేట్ పాఠశాల నిర్వహకులు తమ ప్రాంతాల్లోని ఇతర పాఠశాలతో పోటీ పడుతూ స్నేహభావాలు కలిగి ఉండడం చాలా తక్కువగా గమనిస్తుంటామన్నారు.కానీ రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అన్ని పాఠశాలలను ఏకతాటిపై క్రీడా పోటీలకు సన్నద్ధం చేయడం ఇతర ప్రాంతాల పాఠశాలలకు ఆదర్శంగా నిలువనుందన్నారు. ఇక యాత్రీకంగా మారిన మనిషి జీవితంలో సెల్ ఫోన్,టీవీలు భాగంగా మారిపోయాయని,ఆ ఫలితం విద్యార్థులపై చేడు ప్రభావాలను చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. చిన్నారులను తల్లిదండ్రులు ఎంత గరాభం చేసినా సెల్ ఫోన్ లు మాత్రం ఇవ్వవద్దని ఆయన సూచించారు.అలాగే ఇంట్లో పిల్లలు చదువుకునే సమయంలో టీవీలు పెట్టి మీరు చూస్తూంటే వారు కూడా ఆ టీవీలకు అలవాటు పడి చదువుపై శ్రద్ధను కోల్పోయే ప్రమాదాలు అధికంగా ఉంటాయన్నారు. నర్సరీ,ఎల్ కె జి,యూకెజి చిన్నారుకు పోటీలు నిర్వహించడం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పోటా,పోటీగా చిన్నారులు ప్రదర్శనలు ఇవ్వడం తల్లిదండ్రులతో పాటు నిర్వాహకులకు ఆనందం పంచుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి.శరవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్. రజినీ కాంత్, క్రీడా, సంస్కృతిక కార్యదర్శులు వేణుగోపాల్,బోయ లక్ష్మణ్, డాక్టర్ సంజీవ, యాదగిరి, రాంబాబు, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు.





**తైలాభిషేకం చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్,డిసెంబర్ 28** శని దేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.శనివారం శని త్రయోదశిని పురస్కరించుకొని శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో శంకర్,రాజుల ఆధ్వర్యంలో శనికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల మనిషికి కీర్తి ఐశ్వర్యం లభిస్తాయని తెలిపారు.స్వామివారిని దర్శించుకుని అభిషేకం చేయడం ఆనందాన్ని ఇచ్చిందని వివరించారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు ఆధ్యాత్మిక భావన పెరిగి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడానికి ఉత్సాహం కలుగుతుందని వ్యాఖ్యానించారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,దూడల వెంకటేష్ గౌడ్,కౌన్సిలర్ మేకల వెంకటేష్,ఘాన్సీ మియా గూడ జగన్ గౌడ్,రామ్నాథ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యపత్య రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా
# చాటిన రంగారెడ్డి జిల్లా విద్యార్థులు





**రాజేంద్రనగర్,డిసెంబర్28** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ 2024 కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన వస్తుందని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్ వెల్లడించారు.ఈ మేరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటుతున్నట్లు తెలిపారు. సీఎం కప్ 2024 లో భాగంగా శుక్రవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి అత్యాపత్య జూనియర్స్ క్రీడల్లో రంగారెడ్డి జిల్లా బాలబాలికల జట్లు వాటర్ ఫైనల్స్ కు చేరినట్లు ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బాలబాలికల జట్లు క్వార్టర్స్ కు చేరడం సంతోషంగా ఉందని క్రీడల్లో మెలకువలు సరైన సమయంలో ప్రదర్శిస్తూ ఫైనల్ కీ చేరాలని సూచించారు.బాలుర విభాగంలో ప్రజ్వల్, సతీష్, చందు, వినయ్,రాజ్ కుమార్, నిహాంత్, జాను, అహ్మద్, విశాల్, హర్ష,శివ, రాఘవేందర్, విశ్రుత్, రోహిత్ ఎంపికయ్యారన్నారు. బాలికల విభాగంలో సుమన్, నిహారిక, నికిత,డింపుల్ తక్, శివాని, విష్ణుప్రియ, యశస్విని, రత్న, ఆకృతి, అక్షయ, అంజలి, నందిని. శాలిని ఉన్నారన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో క్రీడలను ఆడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ గా సిహెచ్ నరసింహులు, మనోజ్,మేనేజర్లు మహేశ్వరి, రోహిత్ లు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి..



**నిజాంపేట,డిసెంబర్28(సూర్యరేఖ)**ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ఫోటోగ్రాఫర్ ఎన్నికల కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోజురోజుకు పెరుగుతున్న సెల్ ఫోన్ టెక్నాలజీతో ఫోటోగ్రాఫర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.కెమెరాల రేట్లు లక్షలలో ఉండడం వల్ల చిన్న చిన్న ఫోటోగ్రాఫర్లకు ఉపాధి లేకుండా పోతుందని ఫోటోగ్రాఫర్లకు జీవన భృతి కొరకై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి బ్యాంకులలో రుణాలు అందించేలా చూడాలని మెదక్ ఫోటోగ్రాఫర్ ఎన్నికల కమిటీ సభ్యులు నిజాంపేట మండల ఫోటోగ్రాఫర్ సంఘ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**నిజాంపేట,డిసెంబర్28(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పొడల నవీన్ కుమార్,కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,చేతుల మీదుగా బాధితుని తండ్రికి ఎల్ఓసిని అందజేశారు.ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు అక్కపల్లి రామ్ రెడ్డి,బాజ రమేష్,అబ్బారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ నరసింహరెడ్డి, ఓన ఓంద్యాల ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ కోర్టు అద్దె భవనంలోకి నూతన కోర్టుల తరలింపు..

**ఈ నెల 30 నుంచి కొనసాగింపు..**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 28** రాజేంద్రనగర్ ఉప్పరపల్లి మెట్రోపాలిటన్ కోర్టు నూతన అద్దె భవనంలోకి కోర్టు సముదాయాన్ని మార్చడం జరిగిందని ఉప్పరపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం వెంకట్ రెడ్డి తెలిపారు.ఈనెల 30వ తేదీ సోమవారం మంచి కార్యక్రమాలు కొనసాగుతాయని శీలం వెంకట్ రెడ్డి వివరించారు.ఉప్పరపల్లిలోని క్రికెట్ గ్రౌండ్ లో నిర్మించిన అద్దె భవనంలోకి మార్చడం జరిగిందని,సోమవారం నుంచి మార్చబడిన కొత్త కోర్టులో కేసులు యధావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు.ప్రజలు విషయాన్ని గ్రహించాలని సూచించారు.

## అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రను ప్రశాంతంగా పూర్తి చేసుకోవాలి..

**వీడ్కోలు కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



**గండిపేట్,డిసెంబర్28** అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రను ప్రశాంతంగా జరుపుకొని తిరిగి రావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.శనివారం కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ సన్నిధానం నుంచి బయలుదేరి వెళ్లిన స్వాములకు కార్పొరేటర్ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..స్వాములు మండలం పాటు దీక్షను నిర్వహించుకుని శబరిమలై యాత్రకు వెళ్ళడం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ మేరకు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు నరహరి, వేణుగోపాల్, జగదీష్, మల్లేష్,మహేష్,సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ..





**అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉంది..**

**రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 28** 'స్వామియే శరణం అయ్యప్పా.. శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో కాటేదాన్ మణికంఠ హిల్స్ మార్మోగింది.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి కాటేదాన్ మణికంఠ హిల్స్ లోని శ్రీ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మండల పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వాముల నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో వేలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు.అష్టాదశ కలశాలతో.అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు.అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభి షేకాలు నిర్వహించారు.స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి,కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేకంగా చర్యలను చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతి యుత సమాజం నెలకొంటుందన్నారు. అయ్యప్ప మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుందన్నారు.అయ్యప్ప స్వామి కరుణ, కటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన వేడుకున్నానని తెలిపారు. అయ్యప్ప స్వామి మహాపడిపూజ కన్నుల పండుగగా జరగడం సంతోషంగా ఉందని తెలిపారు. అయ్యప్ప మాల ధరించడం అంటే ఎన్నో జన్మ జన్మల పుణ్యఫలం అని అన్నారు.స్వామివారి ఆజ్ఞ లేనిది ఏది కూడా జరగదన్నారు. ఇందూరులో ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మహా పడిపూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం ఆనందంగా ఉందని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్ల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ మేరకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నర్సిరెడ్డి, వెంకటేష్,రమేష్, కొండల్, రవికుమార్, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి..





**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

**రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ**

**రాజేంద్రనగర్,డిసెంబర్28** ప్రజలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరాలపై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనను కలిగి ఉండాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ సూచించారు. శనివారం అరాంఘర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్,ట్రాఫిక్ సిబ్బంది సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ వాలంటీర్ల సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏసిపి బాలాజీ హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండి తీరాలని అన్నారు.ఇటీవల ఆన్లైన్ అరెస్టులు అంటూ ఫేక్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలియని వారికి ఓటిపి వివరాలను తెలియజేయ రాదని సూచించారు. ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. దీంతోపాటు ప్రజలు ప్రయాణాలు చేసే క్రమంలో నిబంధనలను పాటించాలని అన్నారు.సొంత వాహనాల్లో రోడ్డెక్కేటప్పుడు జాగ్రత్త తప్పనిసరి అని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదుటివారు ప్రమాదంలో పడడమే కాకుండా,స్వీయ జీవితాలను సైతం నాశనం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలను ఎవరు ఇవ్వకూడదని, ఇవ్వడం వల్ల ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉందని వివరించారు.కావున ప్రజలు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు అంశాలపై జాగ్రత్తలు వహించాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని,ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాన్ ప్రకారం పోలీసుల సొసైటీ

**బయటపడ్డ ఆ ఇద్దరి వాట్సాప్ చాటింగ్**




**కామారెడ్డి,డిసెంబర్27(సూర్య రేఖ)** బిక్కనూరు ఎస్సై కానిస్టేబుల్ ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి.కానిస్టేబుల్ కంప్యూటర్ ఆపరేటర్ ముందస్తు ప్లాన్ తోనే సూసైడ్ చేసుకున్నట్లు తెలుస్తుంది.తాజాగా బయటపడ్డ వాట్సాప్ చాటింగ్లో పోలీసులు కీలక అంశాలను గుర్తించినట్లు జిల్లాలో ప్రచారం జరుగుతుంది.వారం రోజులుగా వారిద్దరి మధ్య జరిగిన చాటింగ్లో ఈ విషయాలు వెలుగు చూసినట్లు తెలుస్తుంది.అయితే ఎస్సై దగ్గర ఉన్న మూడు ఫోన్లలో ఒక్కటి మాత్రం లాక్ ఓపెన్ కాగా మిగతా రెండిటిని పోలీసులు ఇప్పటివరకు తెరవలేకపోయారు.ఆ ఫోన్ చాటింగ్ బయటపడితే అసలు కేసు చిక్కుముడి వీడుతోందని పోలీసులు భావిస్తున్నారు.ఎస్సై సాయికుమార్,కానిస్టేబుల్ శ్రుతి కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఆత్మహత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలను పోస్టు మార్టంకు తరలించిన విషయం తెలిసిందే.అయితే ముగ్గురు కూడా నీటిలో మునగడంతో చనిపోయారని పోస్టుమార్టం నివేదిక వచ్చినట్లు తెలుస్తుంది.ముగ్గురి దేహాలపై ఎలాంటి గాయాలు లేవని నిర్ధారించినట్లు సమాచారం.అయితే ముగ్గురు ఒకే సమయంలో చనిపోయారా లేక ఒకరిని కాపాడబోయి మరొకరు ప్రాణాలు తీసుకున్నారా అని దానిపై ఇంకా క్లారిటీ రాలేదు కానీ ఆత్మహత్యకు ముందు లేడీ కానిస్టేబుల్ కంప్యూటర్ ఆపరేటర్ మధ్య జరిగిన సంభాషణ చాటింగ్ ఒకటి బయట పడ్డట్టు తెలుస్తుంది.కానిస్టేబుల్ శ్రుతి కంప్యూటర్, ఆపరేటర్ నిఖిల్ చాటింగ్లో ఆత్మహత్య చేసుకునే ప్రస్తావన వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.ఇద్దరు కూడా నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను అంటే నేను చేసుకుంటున్నానని చాట్ చేసుకున్నారని చివరికి ఇద్దరు ఏకాభిప్రాయానికి వచ్చి ఇద్దరం కలిసి సూసైడ్ చేసుకుందామనుకున్నట్లు చాటింగ్లో బయటపడింది.దీన్ని బట్టి చనిపోవడానికి వీరిద్దరూ సిద్ధపడే చెరువు దగ్గరికి వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈనెల 26 మధ్యాహ్నం ఒంటిగంట 26 నిమిషాలకు ముగ్గురు ఫోన్లు స్విచ్ ఆఫ్ అయినట్లు పోలీసులు గుర్తించారు.మరోపక్క బిక్కనూర్ పోలీస్ స్టేషన్ నుంచి సదాశివనగర్ మండలం ఎల్లారెడ్డి చెరువు వరకు దారిలో ఉన్న సీసీ కెమెరాలు ఫుటేజిని పోలీసులు సేకరిస్తున్నారు.అలాగే వీరిద్దరి ఫోన్లతో పాటు ఎస్సై దగ్గర ఉన్న మూడు ఫోన్లను ఓపెన్ చేసి చాటింగ్ డేటాను విశ్లేషించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.ఎస్సై ఫోన్లు ఓపెన్ అయితే డెత్ మిస్టరీ బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.కాగా ఈనెల 26న అర్ధరాత్రి బిక్కనూరు ఎస్సై సాయికుమార్ బిపేటలో మహిళా కానిస్టేబుల్ గా పని చేస్తున్న శృతి కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ లో ముగ్గురు కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ శివారులోని అడ్డలూరు ఎల్లారెడ్డి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.ఈ ఘటన వెనక అసలు కారణాలు తెలియక కేసు మిస్టరీల మారడంతో ఉన్నత అధికారులు ఈ కేసులో నిజా నిజాలు తెలుసుకోవడానికి సదాశివ నగర్ సిఐ సంతోష్ ను విచారణ అధికారిగా నియమించారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ ముగ్గురి డెత్ మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు.ఇక ఈ కేసులో రోజుకో కొత్త విషయం బయట పడుతూ ట్విస్టులు ఇస్తుండడం గమనార్హం.

## లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో ధనుర్మాస విశేష పూజలు..



**శివంపేట్,డిసెంబర్28(సూర్యరేఖ)** శివంపేట మండలం సికింద్లపూర్ గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జ్గరుపుతున్నారు. శనివారం 13వ రోజు ధనుర్మాసం సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర నామాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో, పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. ఈ క్షేత్రం హైదరాబాదులోకి అతి సమీపంలో ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు.

## కాంగ్రెస్ కు బిజెపియే ప్రత్యామ్నాయం..

**మోంద్ర కొమురయ్య**



**రాజేంద్రనగర్,డిసెంబర్28** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భారతీయ జనతా పార్టీ ప్రత్యామ్నాయమని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి మోంద్ర కొమురయ్య అన్నారు. శనివారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ బూత్ నెంబర్ 197 లో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాకులారం కృష్ణ,కిట్టుల ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అభివృద్ధి,సంక్షేమాన్ని కాంగ్రెస్ గాలికి వదిలేసి కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందని వివరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లు రెండు ఒకటేనని, ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వివరించారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్,నాయకులు కొండమీది లింగం,కే రాజు, కే.లావణ్య, ఎస్.శ్రీలత,ఆర్.సుశీల,కే. కమలమ్మ, ఏ.భవానీ, మహిళలు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 171 కేసులు నమోదు..

**నిబంధనలు పాటించని వారిపై చర్యలు..**

**నూతన సంవత్సర వేడుకల్లో ఈవెంట్లకు అనుమతులు తప్పనిసరి..**

**వేడుకల్లో తెలంగాణ మద్యాన్నే వాడాలి..**

**శంషాబాద్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ గంద్ర దేవేందర్ రావు**



**రాజేంద్రనగర్,డిసెంబర్28** శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు 171 కేసులు వివిధ నేరాలలో నమోదు చేయడం జరిగిందని శంషాబాద్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ గంద్ర దేవేందర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...వీటిలో సుంకం చెల్లించని మద్యం ఎన్డీపీఎల్ కేసులు 21,అదే విధంగా గంజాయి మొదలగు నార్కోటిక్ ఎన్డీపీఎస్ డ్రగ్ కేసులు 37, ముఖ్యమైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.వీటిలో 114 వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ఎన్డీపీఎల్, ఎన్డీపీఎస్ వంటి వాటిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో కానీ,సుంకం చెల్లించని మద్యాన్ని వాడితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడుతాయన్నారు. డిసెంబర్ 31వ రోజు ఈవెంట్ ప్రారంభానికి ముందు చేసుకునే ఫంక్షన్ హాళ్లు,కన్వెన్షన్ ఫామ్ హౌజ్ లు,రిసార్ట్స్,కమ్యూనిటీ క్లబ్ వారు ఎక్సైజ్ శాఖ నుంచి లిక్కర్ ఈవెంట్ పర్మిట్ తీసుకొని,తెలంగాణ మద్యాన్ని మాత్రమే వాడాలని తెలిపారు.సుంకం చెల్లించని మద్యం,ఎలాంటి డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం ఉంటే శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు తెలియజేయాలన్నారు.

## బిజినెస్

# ఎలక్ట్రిక్ వాహనాలకు యమ గిరాకీ

### ఆహారేతర ఖర్చులే అధికం



దేశీయంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ ఖర్చుల వ్యత్యాసం రోజురోజుకు తగ్గుతోంది. శుక్రవారం కేంద్ర గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'గృహ వినియోగ ఖర్చుల సర్వే' ఈ విషయం తెలిపింది. 2022 ఆగస్టు-2023 జూలై కాలంతో పోల్చితే 2023 ఆగస్టు-2024 జూలై మధ్య కాలంలో ఈ వ్యత్యాసం మరింత తగ్గినట్లు వెల్లడించింది. సమాజంలో సంపద పంపిణీ, వినియోగ ఖర్చుల అసమానతలను తెలిపే జినీ కోఎఫీషియెంట్ నమూనా కూడా ఈ విషయాన్ని బలపరుస్తోంది. దీని ప్రకారం 2023 ఆగస్టు- 2024 జూలై మధ్య కాలంలో వినియోగ ఖర్చుల అసమానత గ్రామీణ ప్రాంతాల్లో 0.266 నుంచి 0.237కు, పట్టణ ప్రాంతాల్లో 0.314 నుంచి 0.284కు తగ్గిందని సర్వే పేర్కొంది. ఇదీ ప్రస్తుత పరిస్థితి: ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో ఇంటి నెలవారీ సగటు ఖర్చు (ఎంపీసీఈ)లు రూ.3,773, పట్టణ ప్రాంతాల్లో రూ.6,459గా నమోదయ్యాయి. అదే 2023-24 కాలానికి వచ్చేసరికి గ్రామాల్లో రూ.4,122కు, పట్టణ ప్రాంతాల్లో రూ.6,996కు పెరిగినట్టు సర్వే తెలిపింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను మినహాయించినా, ప్రస్తుత ధరల ప్రకారం ఈ కాలంలో నెలవారీ గృహ వినియోగ ఖర్చులు గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,247గా, పట్టణ ప్రాంతాల్లో రూ.7,078గా నమోదయ్యాయి. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది జూలై మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 2,61,953 కుటుంబాల నెలవారీ వినియోగ ఖర్చుల ఆధారంగా ప్రభుత్వం ఈ సర్వే రూపొందించింది. దీని ప్రకారం చూసినా పట్టణ-గ్రామీణ ప్రాంతాల నెలవారీ వినియోగ ఖర్చుల వ్యత్యాసం 2022-23లో 84 శాతం నుంచి 71 శాతానికి, 2023-24లో 70 శాతానికి తగ్గింది.

### అదిరిపోయిన సోలార్ కార్..

**50 పైసల ఖర్చుతో కిలోమీటర్ ప్రయాణం**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో నడిచే కార్ల గురించి అందరికీ తెలుసు. పూర్వ కాలం నుంచి ఇవి వినియోగంలో ఉన్నాయి. ఆ తర్వాత సీఎన్‌జీతో నడిచే కార్లు మార్కెట్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ఈ విభాగంలో కార్లు, స్కూటర్లు, బైక్, బస్సులు కూడా విడుదలవుతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు ఇవి దోహద పడతాయి. ఎలక్ట్రిక్ కార్లు నడవాలంటే విద్యుత్ ను ఉపయోగించి వాటి బ్యాటరీలను చార్జింగ్ చేసుకోవాలి. అయితే ఇప్పుడు మరో కొత్త టెక్నాలజీ కారు అందుబాటులోకి రానుంది. సోలార్ తో నడిచే ఈ ఎలక్ట్రిక్ కారు పేరు ఈవా. దీన్ని వాయ్‌వే అనే కంపెనీ తయారు చేసింది. వచ్చే ఏడాది నుంచి అందుబాటులోకి రానుంది ఈ కారు ప్రత్యేకతలను తెలుసుకుందాం. మన దేశంలో సోలార్ తో నడిచే మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారుగా ఈవా రికార్డు నెలకొల్పనుంది. వచ్చే ఏడాది జనవరిలో జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో లో దీన్ని ప్రదర్శించనున్నారు. ఈ కారులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. మహీంద్రా ఈ20, రెవా తదితర చిన్న ఎలక్ట్రిక్ వెహికల్స్ మాదిరిగా కనిపిస్తుంది. కేవలం 50 పైసల ఖర్చుతో కిలోమీటరు ప్రయాణం చేయవచ్చు. డ్యూయర్ డిజిటల్ స్క్రీన్లు, డ్రైవర్ ఎయిర్ బ్యాగు, ఫిక్స్‌డ్ గ్లాస్ రూఫ్ తదితర ప్రత్యేకతలున్నాయి. ఈ కారు ప్రీ లాంచ్ బుక్కింగ్ లు వచ్చే ఏడాది జనవరిలో మొదలవుతాయి. నగర పరిధిలో ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా ఈవా కారును తీర్చిదిద్దారు. దీనిలో రెండు డోర్లు, రెండు సీట్లు మాత్రమే ఉంటాయి. 3060 మి.మీ పొడవు, 1150 మిమీ వెడల్పు, 1590 మిమీ ఎత్తుతో 2200 మిమీ వీల్ బేస్‌తో రూపొందించారు. దీన్ని నడపడం చాలా సులభం. వాయ్‌వే కంపెనీ రూపొందించిన ఈవా సోలార్ కారు సుమారు 250 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు 70 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు.



రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణలో విద్యుత్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయి. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారులను ఆకర్షిస్తుండడంతో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ల కొనుగోలు క్రమక్రమంగా పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోందంటూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 18న ఈవీ కొత్త పాలసీ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు ఈవీ వాహనాలకు రోడ్డు ట్యాక్స్‌తో పాటు రిజిస్ట్రేషన్ ఫీజును రవాణా శాఖ పూర్తిగా మినహాయించింది. దీంతో సుమారు 16 రోజుల్లోనే 3,372 ఎలక్ట్రిక్ వాహనాలు రవాణాశాఖ కార్యాలయాల్లో రిజిస్టర్ అయ్యాయి. గత సంవత్సరం ఇదే కాలానికి ఆ సంఖ్య 2,708 ఉండగా కొత్త పాలసీతో 24.52 శాతం వృద్ధి నమోదైంది. ఈవీ వాహనాలు కొనుగోలు చేసేవారికి రోడ్ ట్యాక్స్‌తో పాటు రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు ఉంటుందని, వాహనాల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఈ విధానం 2026 డిసెంబరు 31 వరకు అమల్లో ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ఇంధనాలతో నడిచే వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్ల సంఖ్యతో పోలిస్తే వీటి సంఖ్య చాలా తక్కువే. అయితే ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈవీ వాహనాలపై ప్రకటించిన రాయితీల ద్వారా వీటి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా రవాణాశాఖ విజయాల్లో భాగంగా ఈవీ రిజిస్ట్రేషన్ల వివరాల్ని రాష్ట్ర సర్కార్ వెల్లడించింది. డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు 78 వేల 262 కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరిగాయని రవాణాశాఖ తెలిపింది. అంతకముందు ఏడాదిలో 51,934 ఈవీల రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొంది. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే తమ ఏడాది పాలనలో ఈవీల రిజిస్ట్రేషన్లు 52.28 శాతం పెరిగాయని తెలిపింది. మోటార్‌సైకిళ్లు మొదలు ఆటోల వరకు అన్ని రకాల ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో భారీగా వృద్ధి నమోదైంది. కాగా ఒక్క ఈవీ కార్ల సంఖ్యలో మాత్రమే తగ్గుదల ఉంది. పాత విధానంలోని ఫీజుల మినహాయింపు, రాయితీల విషయంలో కార్ల సంఖ్యపై పరిమితి ఉందని, ఆ కోటా దాటడంతో 2022- 23తో పోలిస్తే 2023 -24లో విద్యుత్ కార్ల రిజిస్ట్రేషన్లు తగ్గాయని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు.

# చితికిపోతున్న సంఘటిత రంగం



నరేంద్ర మోడీ పాలనలో సంఘటిత రంగంలో కూడా పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. 2014-2024 మధ్యకాలంలో అంటే తొలి పది సంవత్సరాల మోడీ హయాంలో సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులవి కాంట్రాక్ట్ బతుకులయ్యాయి. ప్రయివేటీకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. వేతనాలు పెరగడం మాట అటుంచి తగ్గిపోయాయి. యుపిఎ ప్రభుత్వ చివరి సంవత్సరం (2014)లో భారతీయుల్లో అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది చేతిలో 21.4 ఆదాయం ఉంటే 2022లో అది 22.6 శాతానికి పెరిగింది. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పది సంవత్సరాల ఎన్డీఏ పాలనలో వారి సంపద వాటా 30.4 శాతం నుంచి 40.1 శాతానికి పెరిగింది. 2014లో దేశ జనాభాలో అత్యంత సంపన్నులైన పది శాతం మంది చేతిలో 56.1 శాతం సంపద ఉంటే 2022లో అది 57.7 శాతానికి పెరిగింది. అదే కాలంలో వారి సంపద వాటా 62.6 శాతం నుంచి 65 శాతానికి పెరిగింది. మోడీ హయాంలో మిగిలిన జనాభాలో ఆదాయం, సంపద ఈ రెండింటి వాటా పడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని బిలియనీర్లు, మల్టీ బిలియనీర్ల చేతిలోనే దేశ సంపద, ఆదాయం పోగుపడింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన ఒప్పందాలపై భారత ప్రభుత్వం 2015 నుండీ సంతకాలు చేస్తూనే ఉంది. దేశంలోనూ, ఇతర దేశాల మధ్య ఆదాయ-సంపద అసమానతలను తగ్గించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ ఒప్పందాలను ఉద్దేశించారు. 2030 నాటికి పేదరికాన్ని తగ్గించడం, ఆకలిని పారద్రోలడం తాజా ఒప్పందాల లక్ష్యం. అయితే వీటిని సాధించాలంటే వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రతకు సంబంధించి కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి బ్యాంక్ ఖాతాకు రూ.15 లక్షలు బదిలీ చేస్తామని 2014 ఎన్నికలకు ముందు బిజెపి హామీ ఇచ్చింది. మోడీ పాలనలో తొలి పది సంవత్సరాల కాలంలో ప్రజల ఆదాయాలు చాలా వరకూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా స్థిరంగా ఉన్నాయి.

# గండం గట్టెక్కింది

## ముగిసిన మూడోరోజు ఆట..

## టీమ్ఇండియా 358/9



**మెల్‌బోర్న్:** బాక్సింగ్ డే టెస్టులో భారత (%×చీణ జం¯ాఖూ%) బ్యాట్స్‌మెన్ అద్భుత పోరాటపటిమ కనబర్చారు. 221కే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును ఆల్‌రౌండర్లు నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ ఆదుకున్నారు. ఫాలోఆన్ గండాన్ని గట్టెక్కించిన ఈ బ్యాటింగ్ ద్వయం జట్టు స్కోరును 350 దాటించారు. ఈ క్రమంలో నితీశ్ కుమార్ టెస్టుల్లో తొలి సెంచరీ నమోదుచేయగా, సుందర్ నాలుగో హాఫ్ సెంచరీ చేశాడు. ఇద్దరూ కలిసి ఎనిమిదో వికెట్‌కు 127 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. అయితే సుందర్ 162 బాల్స్‌లో 50 రన్స్ చేసి నాథన్ బౌలింగ్‌లో క్యాబౌట్‌గా వెనుతిరగడంతో ఈ జోడీ జోరుకు బ్రేక్‌పడింది. అయితే ఆ తర్వాత వచ్చిన బుమ్రా కూడా వెంటనే వెనుతిరగడంతో నితీశ్‌కు సెంచరీ చేసే అవకాశం వస్తుందా అనే టెన్షన్ అందరిలో నిండిపోయింది. అప్పటికే 97 రన్స్ చేసిన నితీశ్.. రెండు పరుగులు చేసి 99కి చేరాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో (ఇన్నింగ్స్ 114.3 ఓవర్) ఫోర్ కొట్టి టెస్టుల్లో తొలి సెంచరీ నమోదుచేశాడు. హాఫ్ సెంచరీ సమయంలో తగ్గేదే లే అన్నట్లు పుష్ప స్టయిల్‌లో సెలబ్రేట్ చేసుకున్న నితీశ్.. సెంచరీని బాహుబలి స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. గాల్లోకి పంచ్ విసుతూ.. మోకాలిపై కూర్చుని బ్యాట్ హ్యాండిల్‌కు హెల్మెట్ పెట్టి భగవంతునికి కృతజ్ఞత తెలిపాడు. ఈ సమయంలో ప్రేక్షకులతోకలిసి మ్యాచ్ చూస్తున్న నితీశ్ తండ్రి ఆనందం వ్యక్తం చేశాడు. కుమారుడి తొలి సెంచరీని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సంతోషంతో కన్నీరుపెట్టారు. ప్రస్తుతం ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. కాగా, నితీశ్ తన తొలి సెంచరీ తర్వాత మరో రెండు పరుగులు జోడించిన తర్వాత.. బ్యాడ్ లైట్ కారణంగా అంపైర్లు మ్యాచ్ నిలిపివేశారు. దీంతో గ్రౌండ్ స్టాఫ్ పిచ్‌ను కవర్స్‌తో కప్పేయడంతో మూడో ఆట ముగిసింది. మూడో రోజు మూడు వికెట్లే కోల్పోయిన టీమ్ఇండియా 191 రన్స్ చేసింది. మొత్తంగా 9 వికెట్లు కోల్పోయి 355 రన్స్ చేసింది. ప్రస్తుతం నితీశ్ (104), సిరాజ్ (2) రన్స్‌తో నాటౌట్‌గా ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ మరో 116 రన్స్ వెనుకపడి ఉన్నది. పంత్ (28), జడేజా (17) రన్స్ చేశారు. టీమ్ఇండియా తరఫున నితీశ్ 104 రన్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్, బోలాండ్ 3 వికెట్ల చొప్పున తీయగా, నాథన్ 2 వికెట్లు పడగొట్టాడు.



## స్పోర్ట్స్

### మెల్‌బోర్న్‌సెంచరీ వీరుడు నితీష్‌రెడ్డికి ఏసీఏ భారీ నజరానా



**అమరావతి :** మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్‌లో శనివారం మూడో రోజు సెంచరీ చేసిన విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డిని ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్(ఏసీఏ) అభినందిస్తూ నజరానా ప్రకటించింది. ఏసీఏ తరుపున రూ.25 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామని ఏసీఏ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ ప్రకటించారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని వెల్లడించారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో అమరావతిలో స్టేడియాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు . ఏపీకి కూడా ఐపీఎల్ టీమ్ ఉండేలా ఏసీఏ ఆలోచన చేస్తోందని అన్నారు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కష్టాల్లో ఉన్న జట్టును నితీష్‌రెడ్డిఆదుకున్నాడు. సీనియర్లంతా నిరాశపర్చినా ఆసీస్ బౌలర్లను ఆడుకున్నాడు. ఒక సిక్స్, 9 ఫోర్లతో సెంచరీతో కదం తొక్కాడు. ఆల్‌రౌండర్లు జడేజా, సుందర్ సహకారంతో జట్టు స్కోరును 350 దాటించాడు. 99 రన్స్ వద్ద ఫోర్ కొట్టి టెస్టుల్లో ఘనంగా తొలి సెంచరీ నమోదుచేశాడు. ఈ సందర్భంగా ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి భావోద్వేగానికి లోనయ్యారు. కుమారుడి శతకం చూసిన ఆనందంతో కన్నీరు పెట్టుకున్నారు. ఎనిమిదో స్థానంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీష్‌రెడ్డి 104 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



# బేబీ బంప్‌తో సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ చెన్నై సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది. ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ తో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

# విజయ్ దేవరకొండతో మమితా బైజు



ప్రస్తుతం టాలీవుడ్ లో పదుల సంఖ్యలో కొత్త భామలు ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఒకటి రెండు సినిమాలతోనే క్రేజ్ తెచ్చుకుంటూ ఆఫర్స్ అందుకుంటున్నారు. అందం, అభినయంతో కుర్రకారు మనసులు దోచేస్తున్నారు. అలాగే పై ఫొటోలో ఉన్న బ్యూటీ కూడా.. ఈ ఫోటోలోని అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.? నడుమందాలతో కుర్రాళ్లకు చెమటలు పట్టిస్తున్న ఈ బ్యూటీ చాలా మంది అభిమాన హీరోయిన్. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ గుండెల్లో స్థానం సంపాదించుకుంది. ఈ చిన్నది తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌గా మారింది. చిన్న వయస్సులోనే నటిగా ఎంట్రీ ఇచ్చి అదరగొట్టింది. మన తెలుగు అమ్మాయి కాదు కానీ అచ్చం మన తెలుగమ్మాయిలానే ఫీల్ అవుతుంటారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? మలయాళ బ్యూటీ.. మాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించి.. తన నటనతో మెప్పించింది. ఇక ఈ మధ్య మలయాళంలో విడుదలైన 'ప్రేమలు' మూవీతో.. అటు మాలీవుడ్.. ఇటు టాలీవుడ్‌లో కుర్రాళ్లలో పిచ్చ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించింది. ఇంతకీ ఆమె ఎవరో మీకు గుర్తొచ్చి ఉండొచ్చు.! ఈ ముద్దుగుమ్మ ఎవరో కాదు మమితా బైజు. 'ప్రేమలు' మూవీలో రేణు రాయ్ అనే మెచ్యూర్డ్ విమెన్ పాత్రలో ఈ కేరళ కుట్టి తన నటనతో మెప్పించింది. ఎంతోమంది ప్రేక్షకులకు చేరువైంది ఈ బ్యూటీ. ఈ సినిమాలో ఆమె నటనకు కుర్రాళ్లు ఫిదా అయిపోయారు. ఈ క్రేజీ హీరోయిన్ కేరళలోని కొట్టాయంలో జన్మించింది. 2017లో 'సర్వోపరి పాలక్కరన్' అనే చిత్రంతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 'హనీ బీ', 'డాకినీ', 'కృష్ణం', 'స్కూల్ డైరీ', 'ది ఇంటర్నేషనల్ లోక్ స్టోరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా', 'సూపర్ శరణ్య' లాంటి చిత్రాలతో మెప్పించింది. 'ప్రేమలు' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. కాగా, ప్రస్తుతం తెలుగులో ఈ బ్యూటీ విజయ్ దేవరకొండ సరసన ఓ చిత్రంలో నటించబోతున్నట్టు టాక్ వినిపిస్తోంది.




# మలయాళం బ్లాక్ బస్టర్ 'మార్కో' తెలుగు ట్రైలర్ రిలీజ్

'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'ఖిలాడీ' 'యశోద', మాలికాపురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్  ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం మార్కో  మైఖేల్, ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. 5 రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను తెలుగులో జనవరి 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.



# మహేశ్ బాబు - రాజమౌళి సినిమాలో బాలీవుడ్ బ్యూటీ..!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో %బూవీదీ% 29 మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయి. ఇక షూటింగ్ ప్రారంభం కావడమే ఆలస్యం. మూవీ లవర్స్ కూడా ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. అయితే మహేశ్ బాబు సరసన బాలీవుడ్ బ్యూటీ ఛాన్స్ కొట్టేసినట్లు ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ప్రియాంక చోప్రా ఈ మూవీలో నటిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత %బూవీదీ% 29 మూవీ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పూర్తయినట్లు సమాచారం. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీతోపాటు, నగర శివార్లలో కొన్ని భారీ సెట్లను కూడా రూపొందించారు. తొలి షెడ్యూల్ వాటిలోనే జరుగుతుందట. తర్వాతి షెడ్యూల్ విదేశాలలో ఉంటుందట. ఈ సినిమా అధికారిక ప్రకటనకు సంబంధించిన గ్లింప్స్ ఇప్పటికే సిద్ధమైందని, త్వరలో ఇతర నటీనటుల్ని కూడా పరిచయం చేసే అవకాశం ఉందని చిత్రబృందం చెబుతున్నది. అనవాయితీ ప్రకారం త్వరలోనే ఓ ప్రెస్‌మీట్‌ను కూడా రాజమౌళి పెట్టనున్నారట. వెయ్యికోట్ల బడ్జెట్‌తో రెండు భాగాలుగా ఈ సినిమాను నిర్మాత కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,